


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 262, పేజీలు : 10+4 వెల : 6.50




hmda Growing Global · GHMC · AIPH The world's champion for the power of plants · WORLD GREEN CITY AWARDS 2022



శ్రీ కె.టి. రామారావు గారు
పురపాలక & పట్టణాభివృద్ధి, పరిశ్రమలు & వాణిజ్యం మరియు ఐటి & సి శాఖామాత్యులు



శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు
గౌరవ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం

# హైదరాబాద్ ప్రపంచ విజేత

# వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు 2022

హైదరాబాద్ మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ప్రతిష్టాత్మక వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డును కైవసం చేసుకుంది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చరల్ ప్రొడ్యూసర్స్ (ఎఐపిహెచ్) ఈ అవార్డును అందజేసింది. హైదరాబాద్ నగరం పారిస్ (ఫ్రాన్స్), బొగోటా (కొలంబియా), మాంట్రియల్ (కెనడా), ఫోర్టలేజా (బ్రెజిల్) మరియు మెక్సికో సిటీ (మెక్సికో)తో సహా ప్రపంచంలోని ప్రధాన నగరాలను దాటి ప్రపంచ విజేతగా నిలిచింది.

**అన్ని విభాగాలలో హైదరాబాద్ గ్రాండ్ విన్నర్‌గా నిలిచింది. తెలంగాణ రాష్ట్రానికి హరితహారం కార్యక్రమం ప్రపంచ ప్రశంసలను అందుకుంది.**

ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు ప్రారంభించిన ప్రతిష్ఠాత్మక పథకం తెలంగాణకు హరితహారం. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని 2015-16 నుంచి అమలు చేస్తూ వస్తున్నది తెలంగాణ ప్రభుత్వం.

**ఈ కార్యక్రమం గ్రీన్ కవర్ పెంచడానికి ఉపయుక్తమైంది. రాష్ట్రంలోని మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో 24% నుంచి 33% గ్రీన్ కవర్ పెంపుదల లక్ష్యం**



లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనామిక్ రికవరి అండ్ ఇంక్లూసివ్ గ్రోత్

**తెలంగాణకు హరితహారం**

**హైదరాబాద్, ఇండియా**

**భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక నగరం మనదే**



గ్రీన్ సిటీ అవార్డు హైదరాబాద్, ఇండియా

## హైదరాబాద్ సాధించిన అవార్డులు, విజయాలు

- భారతదేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరం - 2020
- నివసించడానికి మరియు పని చేయడానికి ఉత్తమ నగరం -2020
- ప్రపంచంలో అత్యంత డైనమిక్ సిటీ - 2020
- క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రోనమీ - 2021
- ట్రీ సిటీస్ ఆఫ్ ది వరల్డ్ గుర్తింపు పొందిన నగరం హైదరాబాద్
- ప్రపంచంలోనే అతిపెద్ద గుండె ఆకారంలో ఉన్న సరస్సుగా లేక్ హుస్సేన్ సాగర్‌ను అధికారికంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ప్రకటించింది. దీనిని ప్రపంచ హృదయంగా పేర్కొంది

## టాప్ ర్యాంకింగ్ నగరాలు




## హరితహారం




- రోడ్‌సైడ్ మల్టీ లేయర్డ్ అవెన్యూ ప్లాంటేషన్‌లు - పొడవు 881.5 కి.మీ., 37,27,805 మొక్కలు.
- రోడ్డుపై పచ్చదనం సెంట్రల్ మీడియన్ - పొడవు 406.50 కి.మీ., 47,03,241 మొక్కలు.
- ట్యాంక్ బండ్ ప్లాంటేషన్ సరస్సులు - 24, మొక్కలు - 32,00,000
- అర్బన్ పార్కులు 1087. అర్బన్ ఫారెస్ట్ ఏరియా బ్లాక్ ప్లాంటేషన్స్ 5928.38, మొక్కలు - 30,00,000
- కాలనీ/వీధి తోటలు - 56,25,857 మొక్కలు.
- సంస్థాగత ప్లాంటేషన్లు -1,55,00,000 మొక్కలు.
- వర్టికల్ గార్డెన్ - 12
- బ్లాక్ ప్లాంటేషన్స్ ఓఆర్ఆర్ వెంట 250 హెక్టార్లు.
- ల్యాండ్‌స్కేప్ గార్డెన్స్ - 12.5 హెక్టార్లు.
- రెయిన్ గార్డెన్స్ - 7, మొక్కలు - 7,00,000



జారీ చేసినవారు : కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ పర్యటనలో సాంప్రదాయ దుస్తుల్లో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

## జోడో యాత్రకు బ్రేక్

≫ డికె శివకుమార్‌తో పాటు ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. కాగా, భారత్ జోడోయాత్ర ఈనెల 23న తెలంగాణ లోకి ప్రవేశిస్తుందని పార్టీ వర్గాల సమాచారం.

**26న అధ్యక్షుడిగా ఖర్గే ప్రమాణం**

కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మల్లికార్జున్‌ఖర్గే ఈ నెల 26న బాధ్యతలు చేపట్టనున్నారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొననున్నట్లు సమాచారం. భారత్ జోడో యాత్రను మధ్యలో వదిలేసి మొదటిసారిగా రాహుల్ బయటకు వెళ్లనున్నారు. ఖర్గే అధ్యక్ష ప్రమాణ స్వీకారం ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో జరగనున్నది. అందులో రాహుల్ పాల్గొంటారని ఆపార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియాగాంధీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల అనంతరం, పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ తప్పుకున్న విషయం తెలిసిందే.

పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఖర్గే మొదట రాజస్థాన్ సంక్షోభంపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్‌లలో ఖర్గే పర్యటిస్తారు. హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలు నవంబర్ 12న జరగనున్నాయి. డిసెంబర్ 8న కౌంటింగ్ జరుగుతుంది. గుజరాత్ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించాల్సి ఉంది.

## నా ఖర్చు నేనే చెల్లిస్తున్నా

≫ఇన్ సెల్ఫ్‌లెస్ సర్వీస్ పుస్తకావిష్కరణ కార్యక్రమం చెన్నైలో జరిగింది. ఈ పుస్తకాన్ని స్వయంగా ఆవిష్కరించిన తమిళిసై... సీనియర్ పాత్రికేయులు నక్కీరన్ గోపాల్, కృష్ణన్ తదితరులకు తొలి ప్రతిని అందించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గవర్నర్ హోదాలో ప్రత్యేక హెలికాప్టర్,ప్రత్యేక విమాన సేవలు పొందే అధికారం ఉన్నా తానెప్పుడూ వాటిని వినియోగించలేదన్నారు. తెలంగాణలో తాను ఎలాంటి రాజకీయాలు చేయడం లేదని, రాజ్యాంగ సంరక్షకురాలిగా తన బాధ్యతల్ని మాత్రం నెరవేరుస్తున్నానని తెలిపారు. కానీ కొందరు తన పనులకు ఆటంకం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు వ్యతిరేకించినా తాను చేయదలచుకున్న పని ఆగదని స్పష్టం చేశారు.

తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని,ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తా నని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలంలో జరిగిన ఉదంతాన్ని గుర్తు చేసుకున్నారు. వరదల సమయంలో ప్రజలను ఆదుకునేందుకు తాను భద్రాచలం వెళుతున్నానని మీడియా ద్వారా తెలుసుకుని, అప్పటి వరకూ ఏమాత్రం పట్టించుకో కుండా బంగ్లాలో ఉన్న ముఖ్యమంత్రి, హడావుడిగా బాధిత ప్రాంతాలకు బయల్దేరారన్నారు. తాను ఏ పదవిలో ఉన్నా ఎక్కడున్నా ప్రజలతో మమేకమవడమే తనకు ఇష్టమని, వారి కష్ట సుఖాలను పంచుకుంటూ సాధారణ మహిళగానే జీవిస్తానని చెప్పారు.

తనకు చేతనైన సేవచేస్తానని దీనినిఎవరూ అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవం రోజున తనని జెండా ఆవిష్కరించనివ్వలేదని, ప్రసంగం కూడా చేయనివ్వలేదని తమిళిసై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తన పని తాను చేసుకుంటూ పోతున్నానని, ఏనాడు నేను అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని తెలిపారు.

## ఆపరేషన్ ఆకర్ష్ జోరు

≫ దుకున్నామని గుర్తు చేశారు. మళ్లీ తిరిగి కలిసి పని చేసే గొప్ప అవకాశం కలిగింది. ఉద్యమంలో పని చేసిన ప్రతి బిడ్డ.. తెలంగాణలో జరుగుతున్న రాజకీయాలు, కార్యక్రమాలను గమనించి వందకు వంద శాతం.. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడే శక్తి కేసీఆర్‌కు మాత్రమే ఉందని అంగీకరిస్తారని అనుకుంటున్నట్టు కేటీఆర్ తెలిపారు. గులాబీ కండువా కప్పుకున్న స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్‌పై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. కెసిఆర్ నాయకత్వంలో స్వామిగౌడ్ వీరోచిత పోరాటం చేశారని కొనియాడారు. ప్రభావశీలమైన నాయకుడు దాసోజు శ్రవణ్ టీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామం అని పేర్కొన్నారు. దాసోజు శ్రవణ్ సెల్ఫ్ మేడ్ లీడర్ అని కేటీఆర్ ప్రశంసించారు.



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## ప్రధాని మోడీ

≫ఆహ్వానించారు. తర్వాత ఆయన కేదార్‌నాథ్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిగురు శంకరాచార్యుల సమాధి స్థల్‌ను సందర్శించారు. 9.7 కిలోమీటర్ల పొడవైన గౌరీకుండ్, కేదార్‌నాథ్ రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అక్కడ కూలీలతో ముచ్చటించారు. మధ్యాహ్నం కల్లా బద్రినాథ్‌కు చేరుకోనున్నారు.

**శంకరాచార్య సమాధి సందర్శన**

ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోడీ, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడీ రాక సందర్భంగా కేదార్ నాథ్ ఆలయంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లోని ఆదిగురువు శంకరాచార్య సమాధిని సందర్శించారు. ఇక్కడ శంకరాచార్యుడి భారీ ప్రతిమ ఉంది. దాని ముందు నిలబడి ప్రధాని ప్రార్థన చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో కేదార్‌నాథ్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోడీ, శంకరాచార్య సమాధి వద్ద ఉన్న ప్రత్యేక దుస్తుల్లోనే కనిపించారు.

మోడీ తన టూర్‌లో కేవలం ఒక్కరే ఆలయాలను సందర్శిస్తున్నారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పథకాల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించారు. స్వయంగా వాహనం నడుపుతూ మందాకిని అష్టపథ్, సరస్వతీ అష్టపథ్ పనుల్ని పరిశీలించారు. అధికారులు అక్కడ పనులు జరుగుతున్న తీరును ప్రధానికి వివరించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రధాని మోడీ ఆదేశాలు ఇచ్చారు.

## రాష్ట్రంలో కొత్తగా 81 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్21:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 81 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,493 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8573 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,52,761మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,839 మంది కోలుకోగా (99.45శాతం) శుక్రవారం 87 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 543కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 39 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో0,భద్రాద్రి కొత్తగూడెంలో1, జగిత్యాలలో0,జనగామ్‌లో0,జయశంకర్ భూపాలపల్లిలో0, జోగులాంబ గద్వాలలో2, కామారెడ్డిలో0, కరీంనగర్‌లో4, ఖమ్మంలో4, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో0, మహబూబ్‌నగర్‌లో 1, మహబూబాబాద్‌లో0 మంచిర్యాలలో3 కేసులు నమోదయ్యాయి.

## చౌటుప్పల్ ఎమ్మార్వో సస్పెన్షన్

≫ ఉప ఎన్నికల్లో తప్పుల మీద తప్పులు దొర్లుతున్నాయి, అది కూడా ఎన్నికల విధుల్లో ఉన్న అధికారుల నుంచే ఈ తప్పులు దొర్లుతుండటం గమనార్హం, తాజాగా గుర్తుల విషయంలో మరో తెలంగాణ రాష్ట్ర అధికారిపై ఈసీ శుక్రవారం వేటు వేసింది.ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం పూర్తికాగా, బ్యాలెట్‌పత్రాల ముద్రణ ప్రారంభమైపోయింది. ఇందులో భాగంగా ఓఅభ్యర్థికి చేప గుర్తును కేటాయిస్తే... బ్యాలెట్ పత్రాల ముద్రణలో ఉన్న చౌటుప్పల్ ఎమ్మార్వో దానికి బదులుగా మరో గుర్తును ముద్రించారట. ఈ విష యాన్ని తెలుసుకున్న సీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనువెంటనే సదరు తప్పునకు కారణమైన అధికారిని ఎన్నికల విధుల్లో నుంచి తొలగించిన సీఈఓ ఈవీఎం బ్యాలెట్ పత్రాల ముద్రణలో ఉన్న ఇతర అధికారులను వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు. మొత్తంగా ఓ అభ్యర్థికి ఒక గుర్తుకు బదులు మరో గుర్తు ముద్రించినందుకు చౌటుప్పల్ ఎమ్మార్వోపై సస్పెన్షన్ వేటు పడింది.

## సీమాంతర ఉగ్రవాదంపై ఇంటర్‌పోల్ దృష్టిసారించాలి

### 90వ ఇంటర్‌పోల్ సర్వసభ్యసమావేశాల్లో హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు సీమాంతర సహకారం అత్యంత ముఖ్యమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఇంటర్‌పోల్ ఉగ్రవాదంపై పోరుకోసం శాశ్వత విభాగం ఏర్పాటుచేయాలని, అలాగే మాదకద్రవ్యాల ఉత్పత్తి,రవాణా,సరఫరా విక్రయాలపై పరస్పర సహకారంపెంపొందించుకోవాలని అమిత్‌షా అన్నారు. ఇందుకు ఇంటర్‌పోల్ సభ్యదేశాలుఅన్నీ కూడా పరస్పరం సహకరించుకుని అంతర్జాతీయ స్థాయిలో ఈ అరాచకాన్ని కట్టడి చేయాలని కోరారు. ఇంటర్‌పోల్ 90వ సర్వసభ్య సమావేశాలు ముగింపురోజు కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగాపాల్గొన్న అమిత్‌షా ఇందుకు సంబంధించి భారత్ అవసరమైన అన్నివిభాగాల సాంకేతిక, మానవవనరులసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. మానవహక్కుల ఉల్లంఘనలో ఉగ్రవాదమే ముందున్నదని ఉగ్రవాదం, ఉగ్రవాది నిర్వచనాలకు మరోసారి అభిప్రాయసేకరణ జరపాలని అన్నారు. మంచి చెడు, ఉగ్రవాదం చిన్నపెద్ద అనేవి ఉండవని వీటిని అన్నిస్థాయిల్లోను నిర్వీర్యంచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు ఇంటర్‌పోల్ వంటి అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలు ముందుకురావాలన్నారు. సరిహద్దు ఉగ్రవాదం అనేది ఇటీవలికాలంలో మరింతపెరుగుతున్నందున దర్యాప్తుసంస్థలు మరింతగా దృష్టి సారించాలన్నారు. ఉగ్రవాదంపై సమిష్టిపోరుకు భారత్ సంపూర్ణసహకారం అందిస్తుందని అన్నారు. వచ్చే 50 ఏళ్లకాలానికి ఇంటర్‌పోల్ ఒకఖచ్చితమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు.

## గుర్తింపు రద్దు

≫ భద్రతను పర్యవేక్షిస్తున్న డీఐజీ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారని మంత్రి తెలిపారు. ఈ కమిటీ వారం రోజుల్లో తన నివేదికను అందిస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే బాధ్యతపై ఆయా పాఠశాలల యాజమాన్యాల నుంచి హామీపత్రం తీసుకునేవిధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు డిఎ

≫ రూపాయలను విడుదల చేయనున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో 1,500 కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో సంస్థ అభివృద్ధి చెందుతోందని, ఇతర రాష్ట్రాల్లో ఆర్టీసీ పరిస్థితి భిన్నంగా ఉండి అక్కడి ప్రభుత్వాలు వాటిని ఆదుకోవడం లేదన్నారు. ప్రస్తుతం నష్టాల నుండి గట్టెక్కుతున్నటున వెల్లడించారు. గత ఏడాది 9 కోట్ల రూపాయల ఆదాయం రాగా, ఇప్పుడు 14 కోట్ల రూపాయలు వస్తున్నాయని చెప్పారు. సంస్థకు 2 వేల కోట్ల రూపాయలకు పైగా ఉన్న పాత అప్పుల కోసం వడ్డీ చెల్లిస్తామన్నారు.

**1,150 కొత్త బస్సులు: ఎండి సజ్జనార్**

ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా 1,150 కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు. వీటిలో 630 సూపర్ లగ్జరీ, 130 డీలక్స్, 16 స్లీపర్ బస్సులు ఉన్నాయన్నారు. అలాగే డిసెంబర్ నాటికి 360 ఎలక్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. వీటిని ఇంటర్ సిటీ కనెక్టవిటీతో నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ తదిర జిల్లాలకు నడుపనున్నట్లు వెల్లడించారు.

## ఇమ్రాన్‌పై అనర్హతవేటు

≫ హోదాను వాడుకున్నారన్న అభియోగాలపై ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరుతూ వచ్చారు. పాకిస్థాన్ ఎన్నికల సంఘం ఈ పిటిషన్‌ను విచారణచేసిన తర్వాత తన తీర్పును గతనెల 19వ తేదీ రిజర్వులో ఉంచింది. నలుగురుసభ్యులున్న ఎన్నికల కమిషన్ చీఫ్ ఎన్నికల కమిషనర్ సికందర్‌సుల్తాన్ రజా అధ్యక్షతన పనిచేస్తుంది. శుక్రవారం నలుగురుసభ్యులు ఏకగ్రీవంగా ఖాన్ అవినీతి చర్యలకు పాల్పడ్డారన్న అభిప్రాయంతో ఆయనపై అనర్హత వేటువేసారు. అలాగే అవినీతినిరోధక చట్టాలకింద ఆయనపై చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు. ఖాన్ పార్టీకి చెందిన సెక్రటరీజనరల్ అసద్ ఉమర్ మాట్లాడుతూ ఇస్లామాబాద్ హైకోర్టులో ఎన్నికలసంఘం నిర్ణయాన్ని సవాల్‌చేస్తామన్నరు. మరో పటిఐ నాయకుడు ఫవద్‌చౌదరి మాట్లాడుతూ ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఖాన్ మద్దతుదారులు నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. 2018లో ఇమ్రాన్‌ఖాన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖరీదైనబహుమతులు అరబ్ దేశాలనుంచి అందుకున్నారు. వీటన్నింటినీ తోషాఖానాలో డిపాజిట్‌చేసారు. తర్వాత వాటిని అత్యంత తక్కువధరకు కొనుగోలుచేసారని, వాటిని అత్యంత ఎక్కువధరలకు విక్రయించారని ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తాయి.తాను 21.56 మిలియన్ రూపాయలకు కొనుగోలుచేయగా 58 మిలియన్ రూపాయలకు విక్రయించినట్లు వివరణ ఇచ్చుకున్నారు. ఖరీదైన బహుమతుల్లో గ్రాఫ్ రిస్ట్‌వాచ్, కఫ్‌లికులు, ఖరీదైన పెన్ను, ఒక ఉంగరం, మరో నాలుగు రోలెక్స్ వాచ్‌లున్నాయి. అయితే ఈ అమ్మకాల వివరాలను ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని అందువల్ల ఆయన అవినీతికి పాల్పడినట్లే భావించాల్సి వస్తుందని ప్రతిపక్షాలు ఆయనపై మండిపడ్డాయి. 1974లో ఏర్పాటుచేసిన తోషాఖానా విలువైన బహుమతులు విదేశీ బహుతులను వీటిలోభద్రపరుస్తారు. కేబినెట్ డివిజన్ పర్యవేక్షణలో ఈ స్టోర్స్ కొనసాగుతుంది. పార్లమెంటు ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాల అధిపతులు విదేశీ ప్రతినిధులకు వచ్చిన బహుమతులన్నింటినీ ఇక్కడే భద్రపరుస్తారు. ఇమ్రాన్‌ఖాన్ తన హోదాను దుర్వినియోగపరిచి వీటిని అధిక ధరలకు విక్రయించారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి.

## ప్రతి పైసా కక్కిస్తాం

≫దుబ్బాక, హుజూరాబాద్, జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా టిఆర్ఎస్ గెలవలేకపోయిందని, ఇందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలే కారణమన్నారు. కల్వకుంట్ల కుటుంబం నుండి తెలంగాణను విముక్తి చేయాలని, అవినీతి పాలన తరిమికొట్టాలన్నారు. మునుగోడు ఎన్నికల్లో ప్రధానమైనటువంటి నినాదంగా జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజలు బతికున్న వారికి సమాధులు కట్టే పరిస్థితి లేదని, అక్రమ, నియంత్రిత పార్టీలకు, నిజాం పార్టీలకు తప్పకుండా తెలంగాణ ప్రజలు సమాధి కడతారనే విషయాన్ని కెసిఆర్ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడికి సమాధి కట్టి చరిత్ర హీనుడిగా మిగిలిపోయారని విమర్శించారు. ఈ సమావేశంలో పలువురు బిజెపి రాష్ట్ర, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 167238
2nd Prize Rs.7000/- 23592
3rd Prize Rs.3500/-
11043 17652 26942 34957 41347
45439 54802 59376 60172 70677
4th Prize Rs.200/-
1590 2469 4078 4736 4763 4776 5272
7449 7886 8481
5th Prize Rs.100/-
1873 4192 4425 5003 5232 7950 9035
9594 9669 9723
6th Prize Rs.50/-
0041 1236 2933 4614 6062 7235 8995
0065 1341 2973 4624 6100 7246 9062
0196 1636 2993 4682 6110 7405 9088
0251 1763 3078 4921 6159 7442 9243
0297 1836 3250 4955 6203 7540 9582
0387 1876 3284 4968 6251 7589 9634
0613 1938 3554 4984 6327 7632 9710
0627 2079 3609 5252 6697 7775 9771
0687 2179 3620 5284 6751 7831 9837
0710 2222 3653 5338 6804 8014 9926
0759 2281 3705 5448 6981 8226
0942 2292 3707 5496 7020 8236
1048 2468 4102 5616 7093 8278
1052 2524 4265 5647 7179 8483
1081 2697 4274 5822 7190 8837

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 292874
2nd Prize Rs.7000/- 96768
3rd Prize Rs.3500/-
19742 25346 33029 35561 46244
48265 49703 74717 96142 97446
4th Prize Rs.200/-
0050 0321 1097 1120 1991 3184 4606
5144 5657 6479
5th Prize Rs.100/-
1063 2773 3418 4265 7005 7960 7996
8473 9412 9459
6th Prize Rs.50/-
0038 1269 3051 5363 6528 7861 9321
0055 1341 3096 5364 6580 7936 9371
0061 1534 3408 5552 6697 8065 9421
0106 1579 3459 5630 6713 8100 9586
0245 2073 3639 5708 6733 8116 9738
0271 2211 4011 5863 7275 8147 9747
0425 2383 4184 6032 7322 8386 9842
0575 2425 4291 6080 7388 8606 9860
0637 2485 4435 6113 7608 8700 9917
0780 2506 4485 6131 7651 8795 9989
0792 2521 4615 6150 7761 8922
0820 2587 4906 6162 7763 8956
0989 2855 4952 6209 7765 8961
1149 2864 5126 6337 7797 9093
1175 2883 5350 6489 7839 9184

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:21/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 398769
2nd Prize Rs.7000/- 40310
3rd Prize Rs.3500/-
08146 10053 19325 35750 48776
48800 61751 79036 86646 98664
4th Prize Rs.200/-
0996 1616 2968 3604 4666 5823 5877
7617 9683 9997
5th Prize Rs.100/-
1513 2122 3415 4565 5406 6120 6938
7010 7123 7559
6th Prize Rs.50/-
0043 1305 2429 4693 6031 7412 9104
0115 1509 2527 4771 6176 7511 9189
0383 1575 2666 4807 6291 7561 9302
0557 1589 2778 4852 6300 7780 9338
0666 1604 2977 4873 6395 7791 9394
0708 1679 3021 4880 6446 7856 9675
0788 1690 3437 4901 6520 8207 9710
0791 1836 3602 5053 6555 8213 9742
0876 1999 3948 5598 6758 8251 9833
0938 2072 3955 5627 6803 8406 9841
0986 2136 4124 5799 6805 8429
1015 2281 4157 5817 7005 8443
1135 2285 4238 5866 7077 8466
1143 2363 4449 5985 7091 8568
1267 2426 4660 6022 7229 8986

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 915826
2nd Prize Rs.7000/- 76258
3rd Prize Rs.3500/-
07765 13860 14467 34883 58136
58372 58542 82279 91816 94103
4th Prize Rs.200/-
0043 2573 3550 4852 6086 6873 6921
7911 9564 9988
5th Prize Rs.100/-
1329 2967 4740 4945 5185 5240 6271
6758 8010 8545
6th Prize Rs.50/-
0033 1801 3468 4855 6429 7510 9115
0084 1979 3557 4856 6440 7526 9170
0175 2002 3564 4890 6622 7587 9214
0300 2210 3595 4980 6754 7881 9383
0669 2366 3619 5002 6776 8105 9436
0670 2377 3824 5104 6798 8115 9530
0834 2600 3995 5310 6814 8193 9741
0971 2841 4133 5370 6874 8337 9812
0973 2935 4262 5481 6949 8409 9817
1078 3124 4339 5591 7083 8490 9847
1242 3194 4518 5961 7127 8540
1323 3292 4744 6000 7285 8770
1333 3382 4770 6119 7307 8834
1739 3418 4828 6209 7338 8905
1744 3421 4846 6294 7357 9076

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 588183
2nd Prize Rs.7000/- 82752
3rd Prize Rs.3500/-
06568 22861 34958 42097 55640
59292 74663 82265 83075 99671
4th Prize Rs.200/-
0070 0451 1308 2051 2360 2457 2518
4054 5677 9336
5th Prize Rs.100/-
0297 0376 1352 3469 3931 6347 6434
6439 8319 8644
6th Prize Rs.50/-
0151 1433 2904 4189 5436 7195 8848
0264 1567 3028 4254 5573 7354 8927
0293 1834 3138 4296 5608 7431 9023
0444 1871 3271 4448 5645 7749 9107
0523 1925 3301 4496 6037 7750 9166
0666 2020 3332 4600 6048 7766 9658
0687 2064 3401 4701 6050 8005 9732
0717 2190 3491 4729 6243 8279 9782
0905 2384 3551 4747 6376 8341 9849
0943 2414 3627 4757 6684 8481 9939
1160 2420 3682 4791 6695 8512
1235 2483 4006 4825 6866 8601
1346 2739 4084 5224 6948 8818
1347 2841 4100 5374 7036 8828
1395 2901 4122 5415 7147 8840

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 549612
2nd Prize Rs.7000/- 47865
3rd Prize Rs.3500/-
05857 07095 15947 44646 46001
47384 67030 74418 85683 93859
4th Prize Rs.200/-
0420 3973 4543 5377 5775 5911 5968
6020 6818 9743
5th Prize Rs.100/-
1618 2181 2664 3208 3921 4186 4793
6623 6794 7601
6th Prize Rs.50/-
0037 2058 3355 4324 5747 7050 8564
0096 2107 3404 4447 5805 7105 9124
0257 2126 3494 4453 5818 7220 9400
0770 2273 3571 4465 6063 7266 9410
0858 2353 3653 4503 6070 7349 9502
1081 2504 3705 4667 6077 7391 9686
1136 2541 3726 4768 6214 7409 9699
1428 2602 3742 4855 6228 7447 9738
1514 2749 3744 5040 6237 7524 9786
1552 2865 3778 5124 6419 7554 9873
1634 2881 3780 5266 6444 7690
1732 3159 3962 5336 6538 7886
1817 3165 4133 5387 6588 7980
1832 3197 4252 5582 6944 7991
2012 3213 4273 5595 7011 8366

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 759803
2nd Prize Rs.7000/- 87967
3rd Prize Rs.3500/-
13956 14579 21715 31716 41107
54763 76398 82175 97772 98049
4th Prize Rs.200/-
0258 2552 4267 5344 6785 7275 7992
8140 8570 9564
5th Prize Rs.100/-
0271 1492 3151 4576 4718 4902 4930
5730 7437 9608
6th Prize Rs.50/-
0247 1276 3176 4334 5492 7124 8230
0461 1289 3441 4361 5602 7246 8709
0531 1293 3445 4627 5731 7367 8734
0622 1339 3497 4658 5959 7491 8962
0632 1361 3515 4667 6067 7539 9482
0641 1387 3571 4805 6140 7559 9535
0669 1480 3639 4814 6249 7605 9707
0713 1530 3709 4828 6285 7687 9760
0720 1791 3749 4903 6323 7709 9862
0782 1891 3840 4967 6412 7780 9866
0965 2017 3970 5087 6476 7798
1082 2627 4085 5176 6561 7813
1120 2737 4127 5263 6587 7840
1240 2941 4227 5268 6687 7877
1264 3155 4330 5417 6699 8081

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 921109
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
18703 28805 37530 44852 47077
55748 75156 89807 89903 98716
4th Prize Rs.200/-
1136 1470 1957 2746 2823 2854 4083
5503 6831 8951
5th Prize Rs.100/-
0811 2832 3755 3824 6768 7422 7598
7730 8374 9561
6th Prize Rs.50/-
0132 1616 3137 4618 5876 7431 9492
0272 1624 3243 4637 5913 7516 9548
0349 1712 3411 4686 5929 7593 9813
0533 1854 3453 4739 5979 7613 9823
0536 2035 3574 4763 6104 7746 9917
0548 2355 3657 4946 6207 7828 9921
0589 2433 3742 5022 6358 7919 9923
0596 2519 3830 5146 6374 7999 9977
0684 2535 3984 5205 6447 8077 9979
0732 2562 4181 5296 7016 8334 9992
0819 2608 4195 5370 7196 8561
0959 2646 4256 5401 7250 8685
1016 2730 4263 5500 7306 8697
1063 2812 4386 5675 7338 9448
1164 2870 4421 5805 7362 9450

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 524311
2nd Prize Rs.7000/- 43719
3rd Prize Rs.3500/-
02128 14952 22216 35679 36065
45345 45819 53466 92250 96747
4th Prize Rs.200/-
1260 2041 2108 2387 2828 2872 4963
5878 7076 7671
5th Prize Rs.100/-
1264 1403 1559 1809 1850 4401 4517
4755 5834 6767
6th Prize Rs.50/-
0013 1492 2502 3404 4980 6588 8945
0149 1514 2528 3499 5332 7066 9003
0233 1612 2562 3537 5565 7085 9152
0264 1726 2586 3645 5643 7499 9228
0534 1763 2595 3856 5674 7522 9245
0703 1830 2601 3874 5707 7556 9634
0713 1838 2621 3928 5715 7598 9747
1003 1956 2623 4173 5717 7610 9902
1084 1962 2714 4338 5850 7825 9907
1108 1997 2915 4363 6071 7868 9919
1338 2182 2943 4440 6255 8068
1417 2206 3111 4628 6357 8273
1448 2283 3162 4728 6429 8409
1456 2391 3271 4777 6548 8653
1487 2396 3304 4842 6584 8658

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 635609
2nd Prize Rs.7000/- 75111
3rd Prize Rs.3500/-
03579 07119 27892 41357 44101
50314 57698 61553 81570 84276
4th Prize Rs.200/-
0661 0675 2133 4405 4557 5772 6002
7947 8458 9768
5th Prize Rs.100/-
0392 1096 3383 4973 6550 6867 7466
7696 8599 8829
6th Prize Rs.50/-
0086 1735 3279 4466 6327 7838 9303
0234 1930 3394 4471 6398 7896 9480
0529 1936 3415 4865 6526 7976 9548
0758 1995 3421 5100 6960 8081 9561
1141 2356 3465 5151 6990 8342 9653
1300 2375 3494 5190 7093 8433 9697
1329 2600 3511 5543 7157 8580 9716
1399 2629 3529 5592 7210 8709 9762
1454 2669 3575 5696 7216 8784 9933
1530 3134 3626 5815 7246 8828 9983
1580 3188 3772 5832 7439 8849
1596 3232 3849 6065 7448 8877
1684 3238 4155 6067 7598 9084
1692 3246 4242 6120 7622 9140
1733 3258 4255 6197 7688 9300

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 843928
2nd Prize Rs.7000/- 54626
3rd Prize Rs.3500/-
19637 21346 21522 32225 43427
54101 65326 76528 87704 98902
4th Prize Rs.200/-
1741 2028 2307 2738 4028 4396 4723
5856 7014 8869
5th Prize Rs.100/-
0562 0573 3066 3742 4011 4269 4783
5233 5905 7072
6th Prize Rs.50/-
0201 2254 3644 4990 6044 7573 9043
0280 2262 3655 5143 6070 7766 9406
0452 2316 3872 5172 6112 7793 9429
0609 2449 3900 5203 6443 7929 9477
0631 2830 3938 5371 6481 8002 9502
0703 2887 3993 5392 6564 8042 9716
0772 2917 3997 5476 6645 8065 9735
0842 3185 4043 5501 7062 8146 9750
0994 3188 4231 5589 7110 8383 9950
1393 3224 4420 5732 7194 8495 9987
1636 3279 4559 5754 7248 8531
1641 3448 4602 5761 7370 8578
1845 3451 4624 5787 7372 8811
1986 3534 4695 5842 7376 8915
2110 3541 4969 5989 7526 9024

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 697684
2nd Prize Rs.7000/- 31595
3rd Prize Rs.3500/-
18740 29471 31103 42302 53177
53861 64780 75600 86231 97249
4th Prize Rs.200/-
1424 2155 2261 2309 3712 5075 6038
7094 8178 9909
5th Prize Rs.100/-
1892 2981 3138 3237 3612 4063 4837
7688 7821 8886
6th Prize Rs.50/-
0072 1504 2856 4883 6049 7820 9308
0098 1769 2944 4932 6066 7931 9338
0626 1878 2965 5125 6087 7938 9346
0726 1911 3277 5218 6478 7942 9359
0772 1926 3408 5336 6526 7961 9511
0969 1950 3514 5342 6963 8082 9579
1036 2163 3729 5465 6975 8259 9672
1041 2203 3971 5513 7036 8279 9890
1091 2222 3977 5586 7070 8572 9925
1219 2325 4125 5686 7275 8666 9984
1240 2346 4312 5722 7384 8840
1304 2553 4325 5789 7437 8917
1322 2819 4681 5832 7589 8920
1361 2826 4765 5966 7614 9021
1450 2828 4866 5993 7670 9027

## వారం - వర్జ్యం

**22-10-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
ద్వాదశి మ.03-43; పుబ్బ మ.12-40
వర్జ్యం రా.08-13 ల 09-53
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాల సమస్యలు పరిష్కారం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. ఊహించని సంఘటనలు ఎదురవుతాయి.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. వృధా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.

**ధనుస్సు:** ఉద్యోగంలో పనివత్తిడి అధికం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. వాహన యోగం.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు లాభం. పెట్టుబడులు వాయిదా వేయటం ఉత్తమం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.16 కోట్లు
మరణాలు-65.77 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2128
మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 83
మృతులు -0

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
22-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 262, పేజీలు : 10+4 వెల : 6.50

పరీక్షా విధానంలో మార్పులు
ఐఎస్‌బితో సర్కారు ఒప్పందం
ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆడియో లీక్
కాంగ్రెస్‌లో గందరగోళం
6లో

# ఆపరేషన్ ఆకర్ష్ జోరు

## కీలక బాధ్యతలతో పాటు టిక్కెట్లు గ్యారంటీ

## నేతలకు లభిస్తున్న టిఆర్ఎస్ హామీలు


దాసోజు శ్రవణ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 21:** మునుగోడు ఉపఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకుల చేరికలతో రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. మునుగోడు పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో అధికార పార్టీ టిఆర్ఎస్ కారు జోరు పెంచి ఆపరేషన్ ఆకర్ష్‌ను ముమ్మరం చేసింది. ఘర్ వాపసీ అంటూ గతంలో పార్టీని వీడిన నేతలను ఆహ్వానించి కండువా కప్పేస్తోంది. బిఆర్ఎస్‌గా మారుతున్న టిఆర్ఎస్... ఓ వైపు జాతీయ రాజకీయాలు, మరోవైపు మునుగోడు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది. టిఆర్ఎస్‌ను వీడీ కాంగ్రెస్‌లో చేరిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఆయన భార్య మంచిర్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీతో ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది. నల్లాల ఓదెలు దంపతులను పార్టీలోకి ఆహ్వానించి ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల గులాబీ కండువా కప్పారు. చేరికల పట్ల ఆచితూచి వ్యవహరించిన టిఆర్ఎస్ అధిష్ఠానం మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ బిజెపిలో చేరడంలో వేగం పెంచింది. టిఆర్ఎస్‌లో బిసిలకు అవమానం జరుగుతోందని బూర నర్సయ్య వ్యాఖ్యలను తిప్పికొట్టేలా వ్యూహాలతో దూకుడు పెంచింది. బిసి నాయకులు టిఆర్ఎస్‌వైపే ఉన్నారనే సంకేతం ఇచ్చేలా... మొదట వారిపైనే దృష్టిపెట్టింది. మునుగోడు కాంగ్రెస్ టిక్కెట్ ఆశించిన పల్లె రవికుమార్ గౌడ్ దంపతులను పార్టీలో చేర్చుకున్నారు. ఒకరు పోతే నలుగురు వస్తారనే సంకేతాలిచ్చేలా మరింత దూకుడుపెంచింది. ఆలేరు మాజీఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ బిజెపికి రాజీనామా చేసి టిఆర్ఎస్‌లో చేరారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ బిజెపిలో ఉన్న దాసోజు శ్రవణ్‌కు ఒకే రోజు వేదికపై గులాబీ కండువా కప్పి మంత్రి కెటిఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్‌లో ఉండి కీలక పాత్ర పోషించిన నాయకులే. టిఆర్ఎస్‌లో బీసీలు, గతంలో బయటకు వెళ్లిన నేతల చేరికలు ఊపందుకోవడంతో మరికొందరు నాయకుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో మరికొందరు నేతలు టిఆర్ఎస్‌లో చేరబోతున్నారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. కెటిఆర్ నేతృత్వంలో అపరేషన్ ఆకర్ష్‌పై ప్రత్యేక కసరత్తు జరుగుతోందని తెలుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యలతో పాటు రానున్న అసెంబ్లీ, పార్లమెంట్, శాసన మండలి ఎన్నికల్లో పదవులు, టిక్కెట్లు ఇస్తామని హామీ ఇచ్చి పార్టీలోకి ఆకర్షిస్తు న్నట్లు తెలుస్తోంది.

**స్వామిగౌడ్, దాసోజులకు కెటిఆర్ ఆహ్వానం**

వీరిద్దరికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్వామిగౌడ్, శ్రవణ్ టీఆర్ఎస్ పార్టీలోచేరడం చాలాసంతోషంగా ఉందని కేటీఆర్ అన్నారు. ఉద్యమ కాలంలో కలిసి పని చేసిన సహచరులం మేం. అక్కడక్కడ ఫంక్షన్లలో, ఇతర కార్యక్రమాల్లో కలుసుకునే వాళ్లం. ఆ సమయంలో పార్టీలను పక్కన పెట్టి ఆప్యాయంగా మాట్లాడుకునేవాళ్లం.. అనుబంధాన్ని పంచుకున్నా.. చాలా సందర్భాల్లో మాట్లా ≫2


శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ మందిరంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# దేవభూమిలో ప్రధాని మోడీ

**డెహ్రాడూన్, అక్టోబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ దేవభూమిలో శుక్రవారం ఉదయం ప్రఖ్యాత కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యటన సందర్భంగా సంప్రదాయ తెలుపు వస్త్రాలను ధరించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన చంబా ప్రాంత మహిళలు వాటిని చేతితో రూపొందించారు. ఆ దుస్తులకు చోళ డోరాఅని పేరు. ఇటీవల హిమాచల్ పర్యటనలో భాగంగా మోడీకి ఆ మహిళలు వాటిని అందించారు. చల్లని ప్రదేశానికి వెళ్లిన సమయంలో ఆ దుస్తులను ధరిస్తానని అప్పుడు ప్రధాని వారికి హామీకూడా ఇచ్చారు. కేదార్‌నాథ్‌కు వచ్చిన సమయంలో ఆ మాటనునిలబెట్టుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. మరి కొన్ని కొత్త ప్రాజెక్టులను శంకుస్థాపన చేయను న్నారు. శుక్రవారం ఉదయం డెహ్రాడూన్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనను ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మిత్‌సింగ్, ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సాదరంగా ≫2

# జోడో యాత్రకు బ్రేక్

## ఢిల్లీ వెళ్లనున్న రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ప్రస్తుతం కర్ణాటకలో కొనసాగుతున్న ఈ యాత్ర మూడు రోజుల పాటు ఆగిపోనుంది. పార్టీ మాజీ అధ్యక్షుడు, ఈ యాత్రను చేపట్టిన ఎంపి రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనుండటంతో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు యాత్రను నిలిపివేయనున్నట్లు సమాచారం. దీపావళి పండుగతో పాటు మల్లిఖార్జున ఖర్గే పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనుండడంతో రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో ఖర్గే బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రాహుల్ హాజరవుతారు. అనంతరం ఈ నెల 27న భారత్ జోడో యాత్రను తిరిగి కొనసాగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో 96 కిలోమీటర్లకు పైగా కొనసాగిన భారత్ జోడో యాత్ర శుక్రవారం తిరిగి రాయచూర్ వద్ద కర్ణాటకలోకి అడుగుపెట్టింది. మూడు రోజులపాటు ఎపిలో కొనసాగిన యాత్రలో స్థానిక నేతలు రాహుల్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాహుల్ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటకలోని రాయచూరు జిల్లాలో ప్రజలు రాహుల్‌గాంధీకి ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు ≫2

# ప్రతి పైసా కక్కిస్తాం

## మునుగోడులో టిఆర్ఎస్‌కు సమాధి : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**మునుగోడు, అక్టోబరు 21 ప్రభాతవార్త :** దేశంలో, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఉండాలని, కల్వకుంట్ల కుటుంబం చేతిలో బంధీ అయిన తెలంగాణ తల్లిని విముక్తి చేసేందుకు మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ పార్టీని సమాధి చేసి బిజెపిని గెలిపిస్తారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చలిమెడ, కోతులారం, ఇప్పర్తి గ్రామాల్లో రోడ్‌షోలను నిర్వహించి చల్మెడ గ్రామంలో వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 3వ తేదీన జరగనున్న ఎన్నికలు చాలా కీలకమన్నారు. మునుగోడులో జరగనున్న ఉప ఎన్నికలు చాలా కీలకమైనటువంటి తెలంగాణ భవిష్యత్‌కు కొంత మేరకు కూడా ఆధారపడి ఉన్నాయన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు ఒక కుటుంబం చేతిలో బంధీ అయిందని, ఒక కుటుంబానికి డబ్బు సంపాదించే తెలంగాణగా మారిపోయిందన్నారు. యావత్ తెలంగాణ సమాజమంతా కూడా కల్వకుంట్ల కుటుంబం నుండి తెలంగాణ తల్లిని విముక్తిని చేయాలని భావిస్తున్న సమయంలో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజాప్రతినిధులను, ఇతర పార్టీల నాయకులను కొనుగోలు చేసి అప్రజాస్వామిక పద్దతిలో గెలవడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నల్లగొండ జిల్లా ప్రజలు చైతన్యవంతులని అవినీతి, నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమయం కోసం స్వేచ్ఛ కోసం స్వార్థత కోసం ఇక్కడ ఉన్న ప్రజలు పిడికిలి బిగించి స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన చరిత్ర నల్లగొండ జిల్లాకు ఉందన్నారు. డబ్బులకు అమ్ముడుపోయే మనస్తత్వం కాదన్నారు. టిఆర్ఎస్ పార్టీ డబ్బులను నమ్ముకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక గ్రామ ఇంచార్జిగా కూర్చుని ఎన్నికలు నిర్వహిస్తున్నారంటే టిఆర్ఎస్ పార్టీ ఎంత బలహీనపడిందో అర్థం చేసుకోవాలన్నారు. స్వతంత్ర భారతావని చరిత్రలో ఇప్పటి వరకు ఒక ముఖ్యమంత్రి గ్రామ స్థాయి ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరించలేదన్నారు. టిఆర్ఎస్‌పార్టీ తన నీడను చూసి తానే భయపడే స్థాయికి దిగజారిందన్నారు. అందుకే అధికార పార్టీ యంత్రాంగం అంతటిని గ్రామ స్థాయికి తరలించిందని ఎద్దేవా చేశారు.

గత మూడున్నర సంవత్సరాలకాలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో, ≫2


మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



# ఇమ్రాన్‌పై అనర్హతవేటు

## ఐదేళ్లపాటు ఎన్నికల్లో పోటీకి నిషేధం

**ఇస్లామాబాద్, అక్టోబరు 21:** పాకిస్థాన్ ఎన్నికల సంఘం మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను ఐదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హత వేటు వేసింది. తోషాఖానా కేసులో ఎన్నికల సంఘం ఈ అనర్హత వేటువేసింది. నలుగురుసభ్యులున్న బెంచ్ ఖాన్‌కు వ్యతిరేకంగా ఈ తీర్పును ప్రకటించింది. ప్రధాని హోదాలో ఆయన స్వీకరించిన బహుమతులను ప్రైవేటుగా విక్రయించి సొమ్ముచేసుకున్నట్లు వచ్చిన అభియోగాలపై విచారణజరిపి అనంతరం ఆయనపై వేటువేసారు. ఈ ఉత్తర్వులతో పిటిఐ పార్టీ చైర్మన్ ఐదేళ్లపాటు పార్లమెంటు సభ్యుడుగా ఎన్నిక కాలేరు. ప్రస్తుత అధికారంలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఎన్నికల సంఘానికి ఈ కేసును దాఖలుచేసారు.

70 ఏళ్ల ఇమ్రాన్ స్వలాభానికి ప్రభుత్వ ≫2



# డిఎవి స్కూల్ గుర్తింపు రద్దు

## డిఇఒకు మంత్రి సబిత ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు స్కూల్‌లో ఎల్‌కేజీ బాలికపై లైంగిక వేధింపుల అంశంలో ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. బంజారా హిల్స్‌లోని బీఎస్‌డీ డీఏవీ పాఠశాల ప్రిన్సిపాల్ కార్ డ్రైవర్ ఎల్‌కేజీ బాలికపై లైగింక వేధింపులకు పాల్పడటంతో ఆ స్కూల్ గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో)ను ఆదేశించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేలా పక్కనే ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లితండ్రుల సందేహాలను నివృత్తి చేసే బాధ్యత పూర్తిగా డిఇఒదేనని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవల్సిన భద్రతపరమైన చర్యలను ప్రభుత్వానికి సూచించేందుకు విద్యాశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. కమిటీలో పాఠశాల విద్య డైరెక్టర్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, పోలీస్ విభాగంలో మహిళల ≫2

# రాజ్‌భవన్‌లో నా ఖర్చు నేనే చెల్లిస్తున్నా

## నేనేం రాజకీయాలు చేయడం లేదు

## గవర్నర్ తమిళిసై సంచలన వ్యాఖ్యలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 21:** తెలంగాణలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, టిఆర్ఎస్ ప్రభుత్వం మధ్య కోల్డ్‌వార్ ఇంకా కొనసాగుతోంది. తమిళిసై మరోసారి తెలంగాణ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సాధారణ జీవితం గడపడమే తన నైజమని, తెలంగాణ రాజ్‌భవన్‌లో ప్రతి నెలా తనకయ్యే ఖర్చును తానే సొంతంగా చెల్లిస్తున్నానని, ప్రభుత్వ సొమ్మును ఉపయోగించడం లేదని స్పష్టం చేశారు. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. తెలంగాణ గవర్నర్‌గా మూడేళ్ల పాటు తను అందించిన సేవలు, తనకుఎదురైన అనుభవాలతో తమిళిసైరాసిన 'రీడిస్కవరింగ్ సెల్ఫ్ ≫2

# మునుగోడును మరింత అభివృద్ధి చేస్తా: మంత్రి కెటిఆర్

**చౌటుప్పల్, అక్టోబరు21 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టులు బలపర్చిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఆదరించి గెలిపిస్తే 3 ఏళ్లల్లో జరుగని అభివృద్ధిని 18 నెలల్లోనే చేసి చూపిస్తానని టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, పురపాలక శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి చౌటుప్పల్‌లో భారీ రోడ్ షో నిర్వహించారు. ఎల్లగిరిలో పార్టీ శ్రేణులు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా చౌటుప్పల్‌కు చేరుకుని పట్టణంలో పెద్ద ఎత్తున అభిమానులు, పార్టీ శ్రేణులతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత విద్వేశాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రజలను మోసగించేందుకు కుట్ర పన్నుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా నిలిపారన్నారు. నేడు రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. చైతన్యవంతులైన కమ్యూనిస్టులు ఉన్న మునుగోడులో బిజెపికి ఘోరీ కట్టాలన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టతో గెలిపిస్తే తానే మునుగోడును దత్తత తీసుకుని 18 నెలల్లో నిల్చిపోయిన అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కారు ఒకవైపు, మరో వైపు బేకారు గాళ్లు ఉన్నారని, చైతన్యవంతులైన మునుగోడు ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభకర్‌రెడ్డి, మంత్రులు జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు చేరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తదితరులున్నారు.

# చౌటుప్పల్ ఎమ్మార్వో సస్పెన్షన్

## టిఆర్ఎస్‌పై కేసు నమోదు, ఖర్చు అభ్యర్థి ఖాతాలో..

## యాదాద్రి ఘటనపై కేంద్ర ఇసి సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 21:** లేని అధికారంతో గుర్తు మార్చి విధి నిర్వహణలో వైఫల్యం చెందినందుకు మునుగోడు మాజీ రిటర్నింగ్ అధికారి(ఆర్వో) జగన్నాథ రావుపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఆదేశించింది. ఈ నేపథ్యంలో జగన్నాథ్‌రావుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగామారిన మునుగోడు ఉపఎన్నికలకు సంబంధించది అధికార టిఆర్ఎస్‌పై కేసు నమోదు చేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మునుగోడుకు చెందిన 300మంది ఓటర్లనుప్రత్యేక బస్సుల్లో యాదాద్రికి తీసుకెళ్లిన టిఆర్ఎస్ నేతలు... ఎన్నికల్లో తాము కారు గుర్తుకే ఓటేస్తామంటూ వారితో ప్రమాణం చేయించారట, ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న ఈసీ తన పరిశీలకులతో ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేపట్టింది. దీనికి సంబంధించి ఫోటోలను, వీడియోలను కూడా పరిశీలించింది.

దీంతో ఫిర్యాదు నిజమేననితేల్చిన ఇసి ఓటర్లతో ప్రమాణం చేయించిన టిఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు టిఆర్ఎస్‌పై కేసు నమోదు చేయాలని సూచించింది. దానకయ్యే ఖర్చును టిఆర్ఎస్ అభ్యర్థి ఖాతాలో వేయాలని ఆదేశించింది. మునుగోడు ≫2

# ఆర్టీసీ ఉద్యోగులకు డిఎ

## సంస్థ చైర్మన్ గోవర్ధన్ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దీపావళికి ఆర్టీసీ ఉద్యోగులకు మూడు డిఎలతోపాటు, పండుగ అడ్వాన్స్ ఇవ్వనున్నట్లు సంస్థ చైర్మన్ బి గోవర్ధన్ తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం తాము చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు శుక్రవారం హైదరాబాద్ బస్ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎలలో ప్రస్తుతం మూడు డిఎలు చెల్లిస్తామని, అలాగే పెండింగ్ బకాయిల కోసం 35 కోట్ల రూపాయలు, పండగ అడ్వాన్స్ నిమిత్తం 20 కోట్ల రూపాయలు, సకల జనుల సమ్మెలో 8,053 మంది ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాల చెల్లింపునకు 25 కోట్ల రూపాయలు, పదవీ విరమణ చేసిన సిబ్బంది ఇఎల్ నిమిత్తం మరో 20 కోట్ల ≫2

వార్త

ప్రకటనను విశ్లేషించి చూస్తే అది వార్త కావాలి. అలా కాకపోతే అది నిరుపయోగం.

-అడాల్ఫ్ సైమన్

# పెరిగిన ఫీజుల భారం

ఒర్లిఒర్లివారుపోతారు వందుకతిని మనం పోదాం అన్నట్టుగా ఉంది విద్యాఫీజుల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ప్రస్తుతం ఉన్న ఫీజులే చెల్లించలేమని, తగ్గించాలని తల్లిదండ్రులు ఎంతోకాలంగా విజ్ఞప్తులు, నిరసనలతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తుతుంటే తాజాగా ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇంజినీరింగ్ కాలేజీల్లో పదిశాతం నుంచి ముప్పైశాతం వరకు ప్రభుత్వం ఫీజులు పెంచింది. ఈ కొత్త ఫీజులు ఈ విద్యాసంవత్సరం నుంచే అమలులోకి వచ్చి మూడేళ్ల పాటు కొనసాగుతాయని అందులో పేర్కొన్నారు. అయితే ఈ ఫీజులు పెంచే విషయంలో ఒక్కొక్క కాలేజీ ఒక్కో రకంగా పెంచారు. తెలంగాణ అడ్మిషన్‌అండ్ ఫేరెగ్యులేటరీ కమిటీ సిఫారసుల మేరకు ఈ కొత్త ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్‌కు సంబంధించి ఇప్పటికే రెండువిడతల కౌన్సిలింగ్ పూర్తికాగా మూడోదశ చివరి కౌన్సిలింగ్ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రెండు విడతల కౌన్సిలింగ్ ద్వారా గతంలో ఉన్న ఫీజు చెల్లించి ఇప్పటికే కాలేజీల్లో చేరిన విద్యార్థులు పెరిగిన మేరకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇటు తల్లిదండ్రుల మీదనే కాదు ఈ భారం అటు ప్రభుత్వంపై కూడా పడు తున్నది. ఫీజురీయింబర్స్‌మెంట్ ద్వారా ఎస్సీ,ఎస్టీ వర్గాలతోపాటు మెరుగైన ర్యాంకులు తెచ్చుకున్న వెనుకబడిన వర్గాలకు కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు మొత్తం ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుండగా వెనుక బడిన వర్గాలకు పదివేలలోపు ర్యాంకులు ఉన్న విద్యార్థులకు మొత్తం ఫీజును మిగిలిన వారికి కనీస ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. అలాగే ఎంటెక్,ఎంబిఎ, ఎంసిఎ తదితర కోర్సుల ఫీజులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇకపోతే మెడికల్ విద్య సామాన్యులకు అందని ద్రాక్షపండుగా తయారవుతున్నది. ముఖ్యంగా డిమాండ్ ఉన్న కొన్ని పిజి సీట్లకు రెండు కోట్లనుంచి మూడు కోట్లవరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజురీయింబర్స్‌మెంటు కింద సంబంధిత కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంటు కింది బకాయిలు దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలకు చేరుకొంది. ప్రభుత్వం తాజాగ పెంచిన ఫీజులతో అదనంగా మరో వందకోట్ల భారం పడనుంది. ఉన్నతవిద్యే కాదు ప్రాథమిక విద్యనుంచి కూడా ఫీజుల వసూళ్ల ఇష్టానుసారంగా కొన్ని యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలకుపైగా వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను ఇంటర్వ్యూచేసి ఆర్థికస్తోమత అంచనా వేసి సీట్లు కేటాయిస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజు కట్టలేక తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేశారు. నిర్దిష్టమైన ఆరోపణలతో ఫిర్యాదులు కూడా చేశారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టాలుకానీ, నిబంధనలను కానీ అలాంటి వారినిఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా ఏనాటి నుంచో ఉన్నా అవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపారధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ బస్సులు, రూమ్‌లు,డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపారధోరణులు కన్పిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నాయంటే అదికూడా లేదు. తనిఖీలు కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి కనీస వసతులుకూడా లేకపోయినా పట్టించుకునే పరిస్థితులు లేవు. ఇదంతా ఒక్క ఎత్తుఅయితే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంటుంది. పోనీఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవికాదు. ఇక ఇంటర్మీడియేట్ విద్యకూడా రానురాను సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు రెండేళ్లకు కలిపి పదిలక్షల రూపాయలకుపైగా వసూలు చేస్తున్నాయి. ఒకపక్క ఇంజినీరింగ్ విద్య పరిస్థితిఅగమ్యగోచరంగా ఉన్నా గతంలో ఉన్న అవకాశాలు తగ్గినా ఇలా ప్రభుత్వం ఫీజులు పెంచడంపట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంమీద లక్ష్మీప్రసన్నులకు మాత్రమే నాణ్యమైన విద్య లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలు రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చూసేవారిపై ఉక్కుపాదం మోపాలి.

ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



స్వామి వివేకానంద

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు

### పారదర్శకత లేని తపాలా శాఖ

కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న తపాలా శాఖవారు గతంలో కేవలం ఉత్తరాలు, మనీఆర్డర్లు, పార్సిల్స్ బట్వాడా చేసేవారు. ప్రస్తుతం పై సేవలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అభివృద్ధిపరిచే దిశలోభాగంగా 'ఇండియా పోస్ట్‌పేమెంట్ బ్యాంక్' స్థాపించారు. ఈ బ్యాంక్‌లో ఖాతా తెరిస్తే బ్యాంక్ పాస్‌బుక్ ఇవ్వకపోవడం విచిత్రం. కేవలం ఒక వర్చువల్ కార్డు చేతిలో పెట్టిచేతులు దులుపుకోవడం జరుగుతుంది. ఈబ్యాంక్ ద్వారానే పొదుపు ఖాతాలు,ఫిక్స్‌డ్ డిపాజిట్లు సేకరించడం జరుగుతుంది. నూతనంగా ఇట్టి పేమెంట్ బ్యాంక్ టాటా ఎఐజి బీమా సంస్థతో ఒప్పందంచేసుకొని బ్యాంక్‌ఖాతాదారులు399 రూపాయలు కడితే 10లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుంది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### ఇదేం ప్రజాస్వామ్యం?

పాలకుల దుర్నీతితో రాష్ట్రంలోపాదయాత్రలకు కూడా న్యాయస్థానాన్నిఆశ్రయించాల్సిన దుస్థితిదాపురించింది. న్యాయస్థానం అనుమతి ఇచ్చినా మంత్రుల బెదిరింపులు, యాత్ర చేస్తున్న వారిపై దాడులు, వెకిలి, వ్యంగ్య వ్యాఖ్యలతో పాలకులు ఒక జుగుప్సాకర వాతావరణం సృష్టించారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతంకాదు. రేపు అధికారంలోకి వచ్చిన వారు ఇదే ఒరవడి కొనసాగిస్తే ప్రజాస్వామ్యం మనుగడ అసాధ్యం. గతంలో ప్రతి చిన్న విషయానికి మేధావి ముసుగుతో మీడియా ముందుకు వచ్చే మేధావులు సైతం ఇటువంటి నిరంకుశ విధానాలపై పెదవి విప్పడం లేదు. ఇది చాలా దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజలకు చేరువగా ఉచిత వైద్యం

ఎపిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రభుత్వ ఉచిత వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయి. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇద్దరు వైద్యులలో ఒకరు హాస్పిటల్లో ఉంటూ సేవలందిస్తే మరొకరు 104 వాహనాల్లో గ్రామాల్లోకి వెళ్లిక్షేత్రస్థాయిలో సేవలు అందిస్తారు. వైద్యులతో పాటుఎఎన్ఎం, ఆశ, ఆరోగ్య సంచార సిబ్బంది ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులోఉంటారు. ఓపి సేవలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తారు. 14 రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులిస్తారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పాత డి.ఏలు చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవుభత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవు భత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో ఏది కొన్నాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్రప్రభుత్వం ఇప్పటికే డి.ఏ.లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసినది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి మూడు డియేలు రావాలి. తక్షణమే పెండింగులో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కాడెత్తుకున్న ఖర్గే

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మల్లిఖార్జున్ ఖర్గే ఎన్నికయ్యారు. అధిష్టానం ఆశీస్సులతో బరిలోకి దిగినఆయన ఎన్నిక లాంఛన ప్రాయమే అయింది. 23ఏళ్ల తర్వాత ఆపార్టీ పగ్గాలు చేపడుతున్న గాంధీయేతర నేత ఆయనే. గాంధీ కుటుంబం తరపున కాంగ్రెస్ పార్టీకాడి భుజానకెత్తుకుంటున్న నేత ఆయన. బాధ్యతలు ఆయనవి. భుజకీర్తులు, ఏమైనా దక్కితే అవి గాంధీలవి. పార్టీ అంతర్గత ఎన్నికలు ఏదో రూపంలో జరగడం అభినందనీయమే. దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన పరిణత నేత ఖర్గే కాంగ్రెస్ పార్టీని గెలుపు మార్గం పట్టించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ పార్టీ కేవలం రెండు రాష్ట్రాల్లో అధికారంలోఉంది. అందులో రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి గెహ్లాట్‌కి, సచిన్ పైలట్‌కి నడుమ ఎడం పెరిగింది. అయితే జీ23గా పేరొందిన అసంతృప్తి నేతలు అధిష్టానం అభ్యర్థిగా ముద్రపడ్డ ఖర్గేకు వ్యతిరేకంగా ఓటేయ్యకపోవడం పరోక్షంగా మద్దతు తెలిపినట్లయింది. ఆయనకిది సానుకూలాంశం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దీపాలు వెలిగించండి

బాణాసంచా ఉపయోగించడంవలన డబ్బు ఖర్చు అవడమే కాకుండా ప్రమాదాలు జరుగుతాయి. పర్యావరణం కాలుష్యం అవుతుంది. వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వలన ప్రజలు ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వ్యాధులబారిన పడే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం టపాసుల విక్రయాలు, వినియోగంపై నిషేధం విధించాలి. ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా బాణాసంచా కాల్చడం వల్ల కలిగే అనర్థాలను తెలియచేయాలి. ప్రతి ఒక్కరూ చక్కగా మట్టి ప్రమిదల్లో నూనెదీపాలు వెలిగించి పండగను జరుపుకోవాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

# ఇంటిపోరుతో కాంగ్రెస్‌కు బీటలు!

**క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకిరానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్ నేతలు స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. మొన్నటి హుజురాబాద్ ఉప ఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసును కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు.**

దామెర్ల సాయిబాబ

తివిరి ఇసుంబున తైలంబు తీయవచ్చునేమోకానీ...కాంగ్రెస్ వాదులు ఐక్యంగా, క్రమశిక్షణతో ఉండడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులు అందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా, అనుసరించాల్సిన రీతిలో వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలు, ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టర్ల కోసమో, వ్యాపారాల కోసమో, వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదియేడాదికి ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల ప్రకారం ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కన్పించడం లేదు. ఆ రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌పార్టీకి ఒక్కస్థానం కూడా లేదంటే పార్టీ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులు అనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లు దాటిపోయినా ఏదోఒక సాకుతోనో, సమస్యతోనో ప్రజల్లోకి వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. ప్రత్యేకహోదా విషయంలో అటు బిజెపిని, ఇటు తెలుగుదేశాన్ని, వైఎస్సార్‌సిపిని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు కాంగ్రెసు చేసిన ప్రయత్నాలు ఫలించడంలేదని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. అపారవిశ్వాసం, నమ్మకం ఉంటేనే అది ఏర్పడుతుంది. ఒకసారి నాయకులు తమ కోసం పనిచేయడం లేదనే భావన,దగా చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభం కాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం కోల్పోయి అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శైలజనాథ్ ఒంటరిపోరే చేస్తున్నారు. గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెసుపార్టీ ద్వారా పదవులు అనుభవించి,కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపుముఖం చూపించడానికి కూడా ఇష్టపడడం లేదు. తప్పదనుకున్న వారు ముఖం చూపెట్టి హాజరువేయించుకొని వెళుతున్నారు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలు వంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణలో మరో విచిత్రమైన పరిస్థితి కాంగ్రెస్ ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా కొందరు సీనియర్ నేతలు వ్యవహరిస్తున్న తీరు,ప్రవర్తన పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. పార్టీ సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. మొన్న అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు జరిగిన పోలింగ్ సమయంలో సీనియర్ నేతలు నేరుగా గాంధీభవన్ మెట్లపై కూర్చొని నిరసన తెలిపారు. అభిప్రాయభేదాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపై ఒకరికి ఉక్రోషాలు ఉండవచ్చు. అవి అంతర్గతంగానే వ్యక్తం చేయవచ్చు. అందులో ఎలాంటి వివాదం లేదు. కానీ ప్రస్తుతం జరుగుతున్న వాదోపవాదాలు,తోపులాటలు కొన్ని ప్రాంతాల్లో ముష్టియుద్ధాలు ఒకరినొకరు విమర్శించుకుంటూ బహిరంగ పత్రికా ప్రకటనల వరకుపోయి నానా రభస చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలా పెద్దది కనుక, సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో పూర్తి ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సెలవిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా, ప్రజలముందు ముష్టియుద్ధాలు చేస్తున్నా, ఇదంతా పత్రికా ముఖంగా ప్రచారం అవుతున్నా ప్రజాస్వామ్యం అంటూ పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు మనస్సు పెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజు

## ఒక్క మాట

రోజుకు ప్రజాభిమానానికి దూరం అవుతున్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నిక విషయంలో కూడా నాయకులందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తున్నట్టు కన్పించడం లేదు. కొందరునేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలిపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టుబట్టి టిక్కెట్టు ఇప్పించిన పెద్దల్లో కొందరు ముఖం చాటేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్‌ను పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీనిపణంగా పెడుతున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. దీనికి హస్తిన పెద్దలు కూడా తమవంతు పాత్ర పోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. మరో పదిరోజుల్లో జరగబోతున్న ఉప ఎన్నికల ప్రాంతంలో అంతోఇంతో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసలు ప్రచారానికే వెళ్లనని బహి రంగంగానే ప్రకటించారు. పైగా ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్ క్యాంపెయిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఆయనను పిలిపించి ఎందుకు వెళ్లలేకపోతున్నారో తెలుసుకొని సమస్య ఏదైనా ఉంటే పరిష్కరించి ఎన్నికల యుద్ధంలోకి దించాల్సిన అధిష్టానవర్గం పట్టించు కోకపోవడం పట్ల కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన వ్యక్తం అవుతున్నది. ఇక టక్కుటమార గజకర్ణగోకర్ణ లాంటివిద్యల్లో ఆరితేరిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమాలి, భంగపడి దారికి తెచ్చుకోవడంలోనే చిక్కిశల్యం అయిపోతున్నారు. ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచి పోతున్నది. రేవంత్‌రెడ్డి కూడా తన ఉపన్యా సాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుతున్నారే కాని పార్టీలోని నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గ పెద్దలు ఏమాత్రం స్పందించరు, ఎవరిది తప్పు అనిచెప్పరు. అలాగని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా ఢిల్లీపెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవ లేదు. అందుకే పార్టీనికానీ, రాష్ట్రాల్లోని నేతలనుకానీ ఎంత విమర్శించినా,వ్యక్తిగత ఆరోపణలకు దిగినా ఏమీకాదనే అభిప్రాయం పెరిగిపోతున్నది. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకు పోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించిన ఈ నాయకులు గెలిచిన తర్వాత పార్టీకి గుడ్‌బై చెప్పి కప్పదాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడిపోతున్నది. ఇతర పార్టీల్లో కూడా ఈ సంప్రదాయం ఉన్నా కాంగ్రెస్‌లో బాగా ఎక్కువగా ఉంది. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆవర్గాలు కూడా నేటి కాంగ్రెస్‌నేతల ప్రవర్తనతో పునరాలోచనలో పడ్డాయి, పడుతున్నాయి. ఇప్పుడవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలు ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదిలేని ఇండ్లు ఎంతోకాలం నిలవవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదన్నది వాస్తవం. అపార అనుభవం ఉన్ననేతలకు ఈవిషయం తెలియందికాదు. కేవలం కొందరు నాయకుల ప్రవర్తనవల్ల ప్రజల దృష్టిలో పార్టీచులకన అయిపోతున్నది. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టాన వర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్‌నేతలు స్వస్తిచెప్పాలి. ఇందులో ఏ మాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. మొన్నటి హుజురాబాద్ ఉపఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసును కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు. ●

# శక్తిని పెంచే యుక్తి కావాలి

ఐ.ప్రసాదరావు

ప్రపంచ ప్రజల్లో ఎనర్జీ ఉపయోగించుటలో అవగాహన కల్పించాలి అనే ఉద్దేశ్యంతో 2012 నుంచి వరల్డ్ ఎనర్జీ ఫోరం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం అక్టోబరు 22వ తేదీన 'ప్రపంచ శక్తి దినోత్సవం' జరుపుతున్నారు. ఈ భూమి మీద సర్వ జీవరాశులకు వెలుగు, వెలుతురు, వేడిని ఇచ్చేది సూర్యుడు మాత్రమే. దీన్ని ఆధారంగానే సకల మానవులు, జీవులు తమ జీవితాలను గడిపే పరిస్థితి. అయితే ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కనిపెట్టి, సరఫరా చేయుట ద్వారా మానవ జీవితంలో అతిపెద్ద పరిణామాలు చోటు చేసుకున్నాయి. అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ నేడురాత్రి,పగలు తేడా లేని స్థితిలో మానవుడు తన జీవితాన్ని గడుపుతున్నాడు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు బొగ్గు, పెట్రోల్, గ్యాస్, వంట చెరకు ద్వారా థర్మల్ విద్యుత్, నీటి ద్వారా హైడ్రో ఎలక్ట్రిసిటీ తయారు చేస్తూ అనేకరంగాల్లో విరివిగా వాడుతూ అనేక వస్తువులను తయారు చేసి సుఖసంతోషాలతో జీవితాన్ని గడుపుతున్నారు. అయితే జనాభా పెరుగుదల, అవసరతలు ఎక్కువై సాంప్రదాయ పద్ధతిలో ఉత్పత్తి చేసే విద్యుత్ సరిపడని స్థితిలో ఉండగా, మానవుడు తన మేథస్సుతో సోలార్ ఎనర్జీ, పవన విద్యుత్' కనుగొని తన జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాడు. అయితే నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 13శాతం జనాభాకు విద్యుత్ సరఫరా అందుబాటులో లేదు. ముఖ్యంగా సబ్ సహారా ప్రాంతంలో ఎక్కువగా విద్యుత్ సౌకర్యం లేదు. మనదేశంలో కూడా నేటికీ వందశాతం అన్ని గ్రామాల్లో విద్యుత్ అందుబాటులో లేదు. సాక్షాత్తు మన ప్రస్తుత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గ్రామానికి కూడా ఇటీవలే విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు వార్తాపత్రికల ద్వారా చూశాం. దేశంలో ప్రతీ గృహానికి విద్యుత్‌సరఫరా చేయాలని, సౌభాగ్య యోజన పథకం ప్రవేశపెట్టారు. పరిశ్రమలు నడవడానికి, ఆఫీసులు, సంస్థలు పనిచేయడానికి చివరకు సెల్‌ఫోన్ ఛార్జింగ్, టివి చూడటానికి కూడా శక్తి అవసరం అనే అంశం మరువరాదు. ఇటువంటి పరిస్థితుల్లో 'శక్తిని వృథా చేయకుండా' అందరూ శ్రద్ధ వహించాలి. శక్తిని ఉత్పత్తి చేయడం ఎంత కష్టమో, దానిని సద్వినియోగం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అందరూ గుర్తెరగాలి. లేకపోతే భవిష్యత్తులో చీకటిలో బతుకులు బిక్కుబిక్కుమంటూ గడిపే పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పటికే వేసవి కాలంలో 'పవర్‌కట్' చూస్తేనే ఉన్నాం. వినియోగానికి సరిపడా ఉత్పత్తి లేక, పవర్ హాలిడే, క్రాప్ హాలిడే ప్రకటిస్తూ పరిశ్రమలు, వ్యవసాయం మూతపడే పరిస్థితి ఏర్పడింది. కావున శక్తి (విద్యుత్) వృథాను అరికట్టాలి. అవసరం మేరకు ఫ్యాన్లు, లైట్లు వాడాలి. యల్‌ఈడి బల్బులు వాడాలి. ఇప్పటికే ఎలక్ట్రిక్ కార్లు,బైక్‌లు వాడకం ముమ్మరం అవుతుంది. భవిష్యత్తులో ఛార్జింగ్ నిమిత్తం ఎక్కువ విద్యుత్ అవసరం కనబడుతుంది. చాలా జాగ్రత్తగా విద్యుత్ వినియోగం చేయాలి. ఇండ్లలోనూ, ఆఫీస్, సంస్థల్లో విద్యుత్ వృథాను అరికట్టాలి. వైరింగ్ నాణ్యత ఉండేవిధంగా చూసుకోవాలి. ప్రత్యామ్నాయ వనరులు వినియోగం ద్వారా శక్తిని ఉత్పత్తి చేయడం అత్యావశ్యకం. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో ఒడిదుడుకులు చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా ముడిచమురు ధరలు, గ్యాస్ సరఫరా, ఆయిల్, గోధుమలు, ఆహార ధాన్యాల లభ్యత వంటి విషయాలు తీవ్రంగానే ప్రభావితం అవుతున్నాయి. శిలాజ ఇంధనాలు బొగ్గు ద్వారా థర్మల్ విద్యుత్ చేసే పరిస్థితి తిరిగికనపడుతుంది. దీంతో కార్బన్ డైఆక్సైడ్, కార్బన్‌ఉద్గారాలు పెరిగి పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. అడవులు నరికివేతతో విపరీతమైన వాతావరణం మార్పులు చోటు చేసుకుంటాయి. ఇప్పటికే క్లయిమేట్ ఛేంజ్‌లు విపరీతంగా ఉంటున్నాయి. ప్రజలు తల్లడిల్లుతున్న పరిస్థితి నెలకొంది. కావున రెవెవబుల్ ఎనర్జీ (పునరుత్పాదక ఇంధన వనరులు)పై దృష్టి కేంద్రీకరించాలి. క్లీన్‌ఎనర్జీ అందించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచ దేశాలు అన్ని శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలుచేయాలి. ప్రజలందరికీ 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ' అందుబాటులోకి తేవాలి. సరైన గ్రిడ్లు, కార్పొరేషన్లు, సంస్థలు ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్మార్ట్‌మీటర్లు బిగించి, ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారు. తక్కువ శక్తిని వాడే గృహోపకరణాలు కొనాలి. గీజర్ వినియోగం తగ్గించాలి. ప్రభుత్వాలు ఎనర్జీ శాఖకు కావలసిన నిధులు మంజూరు చేయాలి. భారీ ప్రాజెక్టులు నిర్మించాలి. ●

# పామ్ ఆయిల్ రైతుల గోడు పట్టించుకోరా?

కె.శ్రీనివాస్

ఆయిల్‌పామ్ గెలల ధర ప్రతినెలా తగ్గించి వేస్తున్నారు. ఈ సంవత్సరం మే నెలలో టన్ను గెలలు ధర రూ. 23,365లుగా ఉంటే సెప్టెంబర్‌లో రూ.13,058కి పడిపోయింది. రూ.10207లు తగ్గించి వేశారు. మే నెలలో ఆయిల్ పామ్ గెలల ధర పెరిగిపోవడంతో ఆనందంగా ఉన్న రైతులకు నేడు కంట కన్నీరు వస్తోంది. గెలలు సేకరణ ధర పెరగడంతో కౌలు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ఎకరాకు రూ. 50వేలు నుండి రూ.60వేలు కౌలు రేట్లు ఉంటే ప్రస్తుతం రూ. లక్ష నుండి రూ.లక్షా20వేలకు పెరిగాయి. గెలలు సేకరణ ధర మరింత తగ్గుతున్నట్లు అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెబుతున్నాయి. అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అన్న చందంగానే ఆయిల్ పామ్ రైతుల పరిస్థితిఉంది. వంట నూనె ధరలు పెరిగిపోతున్నాయి. రైతుల నుండి ఆయిల్‌పామ్ గెలల సేకరణ తగ్గించి వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్న లక్షా50వేల మంది ఆయిల్ పామ్ రైతులు తీవ్రఆందోళనతో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ రైతుల గోడు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారునాలుగు లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దిగుబడి 17.22 లక్షల టన్నులు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 21 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేశారు. రాష్ట్రంలో గంటకు 450 టన్నులు ఆయిల్ తీసే సామర్థ్యం కలిగిన కంపెనీలు 13 ఉన్నాయి. పెరుగుతున్న విస్తీర్ణాలకు అనుగుణంగా ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కంపెనీల సామర్థ్యం పెరగడం లేదు. కొత్తగా ఫ్యాక్టరీల నిర్మాణం జరగడం లేదు. ఏలూరుజిల్లా పెదవేగిలో ఉన్న ఏకైక ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ఆధునీకరించడం లేదు. ఆయిల్ పామ్ విస్తీర్ణం రోజురోజుకీ పెరుగుతోంది. మిషన్ ఆయిల్ పామ్ పథకానికి కేంద్రప్రభుత్వం రూ. 11,040 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. అయినా ఆయిల్ పామ్‌రైతులకు ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేదు. గతంలో ఆయిల్ పామ్ గెలలకు సరైన ధర లేకపోవడం వలన పెంచిన చేతులతోనే రైతులు తోటలు తొలగించేవారు. ప్రస్తుతం ఇతర పంటలలో తగిన ఆదాయం లేక నష్టాలు వస్తున్న క్రమంలో స్థిరమైన ఆదాయం ఉంటుందని మరలా ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. రైతుల అవసరాల మేరకు మొక్కలను అందించేందుకు తగిన ప్రణాళికలు,చర్యలు లేవు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికితెలంగాణ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికి రెండు శాతం వ్యత్యాసం ఉండడంతో ఐదు సంవత్సరాల పాటు మన రాష్ట్ర రైతులు నష్టపోయారు. ఆ



నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతుల ఆందోళనల మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సమానంగా ధర ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.22 ఆయిల్ రికవరీని నిర్ణయిస్తూ జీవో జారీ చేసింది. అయినా ప్రతినెల తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్‌కు ధరల వ్యత్యాసం ఉంటున్నది. తెలంగాణలో ఆయిల్‌ఫెడ్ ప్రతినెలా మొదటి వారంలోనే ఆనెల ధర ప్రకటిస్తూ అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం నెల ఆఖరున ధర ప్రకటిస్తున్నారు. ధర ముందుగా నిర్ణయించకపోవడం వలన ఏ ధర ఉంటుందో రైతులకు అర్థంకావడం లేదు. తెలంగాణ మాదిరిగా నెల మొదటిలోనే ధర నిర్ణయించాలని రైతులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ పెదవేగి కర్మాగారాన్ని ఆధునీకరిస్తామని రైతులకు మేలు చేస్తామని ఇచ్చిన హామీలు అమలుకాలేదు. గెలల సేకరణలో ప్రైవేట్ ఆయిల్ పామ్‌కంపెనీల మోసాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఫ్యాక్టరీల పరిధిలో ఉన్న రైతుల నుండి గెలలు సేకరించకుండా ఇతర ప్రాంతాలు, జిల్లాల నుండి తమ జోన్ పరిధి దాటి గెలలు సేకరిస్తున్నారు. తమ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న కాటాలను మూసివేస్తున్నారు. రైతుల తోటల్లో పక్వానికి వచ్చిన గెలలు నరికివేత ఆగిపోవడంతో ఫ్రూట్ రాలిపోయి రైతులు నష్టపోతున్నారు. రాలిపోయిన ఫ్రూట్ సేకరణకు అదనంగా కూలీ ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. పక్వానికి వచ్చిన ఫ్రూట్ మాత్రమే సేకరణ పేరుతో కాటాలు వద్ద గెలల ఏరివేత పేరుతో రైతులను ఫ్యాక్టరీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో లేని కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. ప్రైవేట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఇష్టారాజ్యంగా తయారైంది. రైతులు మాత్రం ఫ్యాక్టరీ జోన్‌పరిధి దాటి గెలలు అమ్ముకోవడానికి ఫ్యాక్టరీ యాజమాన్యాలు అభ్యంతరం చెబుతున్నాయి. గతంలో కొన్ని ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతులపై పోలీసుకేసులు కూడా బనాయించాయి. తమ సమస్యలను పట్టించుకోకపోవడంతో ఇటీవల ఏలూరు జిల్లా పరిధిలోని చింతలపూడి మండలం చింతంపల్లి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్ద, జంగారెడ్డిగూడెంలోని నవభారత్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీవద్ద రైతులు ఆందోళనకు దిగారు. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇందుకు ప్రైవేట్ కంపెనీల మోసాలపై ప్రభుత్వాల జోక్యం లేకపోవడమే కారణంగా ఉంది. ఎప్పుడైనా రైతులు రోడ్డెక్కి, ఆందోళనలు చేస్తే అప్పుడు మాత్రమే ఫ్యాక్టరీ యాజమాన్యాలు, రైతులతో జాయింట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు ఉండడం లేదు. మరోవైపు ప్రభుత్వాలు వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యాలు నిర్దేశిస్తుంటాయి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ఉండడం లేదు. తెలంగాణలో వలె ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహాలు అందించాలి. పెరుగుతున్న ఆయిల్ పామ్ విస్తీర్ణానికి అనుగుణంగా కొత్తగా కర్మాగారాల నిర్మాణం చేయాలి. ●

Azadi Ka Amrit Mahotsav

భారతీయ రైల్వేలు
www.indianrailways.gov.in

సిబ్బంది &
శిక్షణ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వము

# మెరుగైన రేపటి కోసం
# యువతకు చేయూత

కలుగజేస్తోంది

## 10 లక్షల

భారత ప్రభుత్వంలో నియామకాలు

ప్రారంభోత్సవం

## రోజ్‌గార్ మేళా

ప్రధాన మంత్రి

**నరేంద్ర మోదీ** చేతుల మీదుగా



### 75 వేల మందికి

నియామక పత్రాల అందజేత

కొత్తగా నియమితులైన అభ్యర్థులకు

దేశవ్యాప్తంగా 50 ప్రాంతాలలో

**22 అక్టోబరు 2022, ఉ॥ 11.00 గం॥లు**

(దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా)

మన దేశ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించేందుకు మరియు తమ ప్రతిభను చాటేందుకు సరైన వేదికను కల్పించేందుకు మన ప్రభుత్వం మన యువశక్తికి సరికొత్త అవకాశాలను సృష్టించేందుకు ఎంతగానో కృషి చేస్తోంది

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

- రానున్న ఒక సంవత్సరంలో, 10 లక్షల యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించబడతాయి
- అన్ని నియామకాలు UPSC, SSC, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు వంటి సంస్థల ద్వారా కల్పించబడతాయి
- సాధారణ, న్యాయమైన మరియు పారదర్శకమైన ఎంపిక ప్రక్రియ
- ఖాళీగా ఉన్న పదవులు మరియు భర్తీ ప్రక్రియ పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పద్ధతి
- మహిళలు, దివ్యాంగులు మరియు ఆశించే జిల్లాల అభ్యర్థులు ప్రత్యేకంగా లబ్ధిని పొందుతారు
- ఎంపిక కాబడిన యువత శక్తివంతమైన ఆలోచనాసరళి మరియు నైపుణ్యాల ద్వారా దేశ నిర్మాణం బలోపేతం అవుతుందని ప్రతిజ్ఞ చేద్దాం

DD న్యూస్ పై కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించండి DD NEWS ప్రత్యక్ష ప్రసారం కోసం వెబ్ లింక్: https://pmindiawebcast.nic.in/

*హిమాచల్‌ప్రదేశ్ మినహా

# బిజెపికి మరో షాక్

## ఎన్నికల వేళ దాసోజు, స్వామిగౌడ్ రాజీనామా

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక వేళ బిజెపి షాక్ తగిలింది. కొద్ది నెలల క్రితమే బిజెపిలో చేరిన దాసోజుశ్రవణ్ రాజీనామా చేశారు. దాసోజుశ్రవణ్‌తో పాటు స్వామిగౌడ్ సైతం రాజీనామా చేశారు. పార్టీలో దశ, దిశ లేని రాజకీయ పరిణామాలు కొనసాగుతున్నాయంటూ ఆరోపించారు. ఈమేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌కు పంపారు. ప్రత్యామ్నాయ రాజకీయాలు చేస్తామని చెప్పి మునుగోడు ఉప ఎన్నికలో బిజెపి వ్యవహరిస్తున్న తీరు జుగుస్సాకరంగా ఉందన్నారు. పార్టీ తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానన్నారు. సామాజిక బాధ్యత లేకుండా ఎన్నికలు అనగానే డబ్బు సంచులు గుప్పించాలన్నట్లుగా బడా కాంట్రాక్టర్లే రాజ్యాలేలాలి, పెట్టుబడి రాజకీయాలు చేయాలన్నట్లుగా వైఖరి ఉందన్నారు. నాలాంటి బలహీన వర్గాలకు చెందిన నాయకులకు స్థానం ఉండదని తేటతెల్లమైందన్నారు.
అనేక ఆశయాలతో తాను బిజెపి చేరినప్పటికీ దశాదిశ లేని నాయకత్వ ధోరణులు, నిర్మాణాత్మక రాజకీయాలకు, తెలంగాణ సమాజానికి ఏ మాత్రం ఉపయోగకరంగా లేవని అనతికాలంలోనే అర్థమైందన్నారు. ప్రజాహితమైన పథకాలు, నిబద్దత కలిగిన రాజకీయ సిద్దాంతాలతో ప్రజలను మెప్పించడం కంటే మందు, మాసం, విచ్చల విడిగా నోట్ల కట్టల పంచడం ద్వారా మునుగోడు ఉప ఎన్నికల్లో గెలవాలనుకుంటున్న తీరు పట్ల నిరసన తెలుపుతూ రాజీనామాచేస్తున్నట్లున తెలిపారు. కాగా ఆగస్టులో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

**స్వామిగౌడ్..**

కాగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించడంలో బిజెపి విఫలమైందని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. బిజెపిలో ధనవంతులు, కాంట్రాక్టర్లకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు అందుకే తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.వి.రమణ

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.వి.రమణ ఎన్నికైనారు. ఈ మేరకు యాదగిరిగుట్టలో సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యులుగా బొలగాని జయరాములు, ఎల్గారి గోవిందు, ఉషగొని వెంకటనర్సయ్య, గౌని వెంకన్న, బాల్నే వెంకటమల్లయ్య, కార్యదర్శులుగా బూడిద గోపి, చౌగాని సీతారాములు, ఎస్.రమేష్‌గౌడ్, బండకింద అరుణ్, పామనుగుల్ల అచ్చాలను ఎన్నుకున్నారు. ఈ మహాసభలలో 25 తీర్మానాలను ఏకగ్రీవంగా అమోదించారని, రాష్ట్రంలోని 29 జిల్లాల నుంచి 500 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారని శుక్రవారం నాడిక్కడ అధ్యక్షుడు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల అర్హత పరీక్ష ఫలితాలు విడుదల

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించి గత ఆగస్టులో జరిగిన అర్హత పరీక్షల ఫలితాలను పోలీసు నియామక మండలి శుక్రవారం విడుదల చేసింది. ఇందులో 554 ఎస్ఐ తత్సమాన పోస్టుల భర్తీకి ఆగస్టు 7న, 15,644 కానిస్టేబుల్ త త్సమాన పోస్టుల భర్తీకి ఆగస్టు 28న రాష్ట్ర వ్యాప్తంగా అనేక కేంద్రాల్లో అర్హత పరీక్షలు నిర్వహించడం తెలిసిందే. ఈ పరీక్షల్లో కటాఫ్ మార్కులను సర్కారు కొంతమేర తగ్గించడంతో దీనికి అనుగుణంగా పోలీసు నియామక మండలి తుది ఫలితాలను ఖరారు చేసి ఈ మేరకు విడుదల చేసింది. ఈ ఫలితాలను అభ్యర్థులు పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో చూసుకునే అవకాశం కల్పించారు. రెండు లక్షల 25 వేల 668 మంది అభ్యర్థులు అర్హత పరీక్ష రాయగా ఇందులో లక్షా ఐదు వేల 603 మంది ఉత్తీర్ణత సాధించారు.

**ఉత్తీర్ణులైన అభ్యర్థులు 27వ తేదీ నుంచి పార్ట్-2 దరఖాస్తుల అప్‌లోడింగ్ చేయాలి**

ఇదిలా ఉండగా ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి జరిగిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తదుపరి జరగాల్సిన దేహదారుఢ్య, పిఈటీ పరీక్షల కోసం అక్టోబర్ 27వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి నవంబర్ పదవ తేదీ రాత్రి 10 గంటల వరకు పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో పార్ట్ 2 దరఖాస్తులను అప్ లోడ్ చేయాలని నియామక మండలి పేర్కొంది. ఇందులో విద్యార్హతతో పాటు ఇతర అన్ని పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి వుంటుందని మండలి తెలిపింది.

# రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

## బాలికతో ప్రేమ వివాహం.. కిడ్నాప్ కేసు నమోదు

**ఘట్‌కేసర్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ప్రేమపేరుతో ఓమైనర్ బాలికను వివాహం చేసుకొని అత్యాచారానికి పాల్పడిన ప్రబుద్ధుడిపై కేసు నమోదు చేసిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఘట్‌కేసర్ సీఐ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మహబూబ్‌నగర్ జిల్లా పెంటపల్లి మండలం మల్లేశ్వరీ గ్రామానికి చెందిన బంక మల్లేశ్ (21) ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడలో నివాసం ఉంటూ టాటాఎస్ వాహనం ద్వారా ఇంటింటికి త్రాగునీటిని సరఫరా చేస్తున్నాడు. స్థానికంగా గుడిశెలో నివాసం ఉంటూ కూలీ పని చేసుకునే దంపతుల కుమార్తె (16)ను మల్లేశ్ మాయమాటలు చెప్పి ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. కాగా గురువారం మైనర్ బాలికను తన సొంత గ్రామం మల్లేశ్వరికి తీసుకువెళ్లి ప్రేమ వివాహం చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు తమ కుమార్తె కనిపించడం లేదంటూ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మల్లేశ్ మైనర్ బాలికతో ఒక రోజు గడిపి ఇద్దరం ఇష్టంతోనే ప్రేమపెళ్లి చేసుకున్నామని తమకు రక్షణ కల్పించాల ంటూ శుక్రవారం సాయంత్రం ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు విచారణ చేసి బాలిక మైనర్‌గా గుర్తించి ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి పీఎస్‌కు పిలిపించి మాట్లాడారు. తనపై మల్లేశ్ అత్యాచారానికి పాల్పడ్డాడని బాలిక పోలీసులతో చెప్పగా బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మైనర్ అయిన తమ కుమార్తెను మాయమాటలు చెప్పి తన ఇంటికి తీసుకువెళ్లి వివాహం చేసుకొని అత్యాచారం చేశాడని మల్లేశ్ పై బాధిత బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్‌తో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

# పరీక్షా విధానంలో మార్పులు అవసరం

## క్షేత్రస్థాయి పరిశీలనకు ఐఎస్‌బితో ఎంఒయు

## తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉన్నత విద్యలో పరీక్షల విధానంలో మార్పులు తీసుకురావాని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. అందులో భాగంగా పరీక్ష విధానంలో మార్పులను తీసుకురావడం కోసం తెలంగాణ ఉన్నత విద్య మండలి, కళాశాల విద్య కమిషనరేట్ సంయుక్తంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఇందుకు సంబంధించిన ఎంవోయూ శుక్రవారం ఐఎస్‌బీ క్యాంపస్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్, ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థి నైపున్యాన్ని పరీక్షించేందుకు నిర్వహించే పరీక్షా విధానం భవిష్యత్‌లో అతనికి గుర్తిపును ఇచ్చేదిగా ఉండాలని.. అలాగే ఉపాధికి ఉపయోగపడే విధంగా ఉండాలనేది ఈ ఎంవోయూ ఉద్దేశం. ప్రస్తుతం కొనసాగుతున్న పరీక్షల విధానంలో తీసుకురావల్సిన మార్పులపై ఐఎస్‌బీ అధ్యయనం చేసి, నివేదికను ఇవ్వనుంది. ఈ నివేదిక ఆధారంగా విద్యార్థి నైపుణ్యాన్ని అంచనా వేయడానికి అవసరమైన పరీక్షలు ఎలా ఉండాలనేది క్షేత్రస్థాయి అధ్యయనం ద్వారా తెలుసుకోబోతున్నారు. అంతర్గత పరీక్షలతో కాలేజీ విద్యలో జరిగే అన్ని పరీక్షల విధానాలను పరిశీలించి నూతన సిఫారసులను చేయాలని ఎంవోయూ పేర్కొన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థి నైపుణ్యాన్ని ఎలా అంచనా వేయాలనేది సూచిస్తుంది.
తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ ప్రస్తుతం పరీక్షల మూల్యాంకన విధానంలో మార్పులు తీసుకురావల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు కూడా ఉపాధి పొందడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల్లోని లోతైన ఆలోచనా విధానం.. సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని అంచనా వేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఇప్పుడైతే పరీక్షల నిర్వహణ, మూల్యాం కనం ద్వారా విద్యార్థుల జ్ఞాపకశక్తిని మాత్రమే అంచనా వేస్తున్నా మన్నారు. ఐఎస్‌బీ దీనిపై సమగ్ర అధ్యయనం చేసి మూల్యాంకన విధానం, బోధనా ప్రణాళికా తీరు, టీచింగ్ మెథడ్స్‌లో తీసుకురావల్సిన మార్పులను సూచిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆలోచనా విధానం, భవిష్యత్ మార్పుల విషయంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. తాజా ఎంవోయూ దీనికి నిదర్శనమన్నారు. విద్యార్థి నైపుణ్యతను సరికొత్తగా వెలిసి తీసేందుకు అధ్యయనం తోడ్పడుతుందని నవీన్ మిత్తల్ పేర్కొన్నారు.

# విద్యుదాఘాతంతో నవ దంపతులు మృతి


డాక్టర్ సయ్యద్ నసీరుద్దీన్ (ఫైల్)

**హైదరాబాద్ (మెహదీపట్నం), అక్టోబరు 21, ప్రభాతవార్త:** బాత్రూంలో కరెంట్ షాక్‌తో నవ దంపతులు మృతి చెందిన సంఘటనతో స్థానికంగా కలకలం సృష్టించింది. ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం..... లంగర్‌హౌస్ ఖాదర్ బాగ్‌కు చెందిన సయ్యద్ అజీముద్దీన్ కుమారుడు సయ్యద్ నసీరుద్దీన్ (26), సూర్యపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. కాగా టోలిచౌకి ప్రాంతానికి చెందిన యామి మొహిమిన్ సైమా (22) నగరంలోని దక్కన్ మెడికల్ సైన్స్ కాలేజీలో ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ స్టూడెంట్. అయితే రెండు నెలల క్రితం నసీరుద్దీన్‌తో సైమాకు వివాహం జరిగింది. ప్రతిరోజు మాదిరిగానే బుధవారం రాత్రి నసీరుద్దీన్, సైమాలు ఇద్దరు పైఅంతస్తులోని గదిలో పడుకున్నారు. గురువారం రాత్రి వరకు డోర్ తీయకపోవడంతో కింద పోర్షన్‌లో ఉంటున్న నసీరుద్దీన్ సోదరుడు, చెల్లెలు తలుపుకొట్టి పిలిచినప్పటికీ తీయకపోవడంతో వారి బంధువులకు తెలిపారు. వెంటనే బంధువులు వచ్చి తలుపులు తీయగా నవదంపతులు బాత్రూంలో కరెంట్ షాక్‌కు గురై వారి మృతదేహాలు పడి ఉన్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అయితే సైమా బాత్రూంలో స్నానం చేసేందుకు వెళ్ళగా కరెంట్ షాక్ కొట్టిందని కాపాడేందుకు వెళ్ళిన భర్త నసీరుద్దీన్ కూడా కరెంట్ షాక్ గురైయ్యాడని పోలీసులు భావిస్తున్నట్లు తెలిపారు. సైమా చేతికి కరెంటు షాక్ తగిలిన గాయం ఉందని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్‌జియుకెటి విద్యార్థుల ఆరోగ్య వివరాలు డిజిటలైజేషన్

- ఉచితంగా కళ్లద్దాల పంపిణీ చేసిన మంత్రి సబితాఇంద్రారెడ్డి
- 1,200 మందికి అందిస్తామన్న విసి వెంకటరమణ

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూకేటీ) విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఆ వివరాలను డిజిటలైజేషన్ చేయనున్నట్టు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు. కంటి పరీక్షలను నిర్వహించిన వారిలో కొందరికీ శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, యూనివర్సిటీ డైరెక్టర్ సతీష్ కుమార్, ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యుల బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఆ వివరాలను డిజిటలైజేషన్ చేయనున్నట్టు తెలిపారు. దీంతో విద్యార్థులు ఆరోగ్యవంతమైన జీవనానికి ముందడుగు పడినట్టు అవుతుందన్నారు. ఇందుకోసం అవసరమైన వైద్య సదుపాయాలను, వైద్య సిబ్బంది నియామకాన్ని వెంటనే చేపట్టాలని మంత్రి యూనివర్సిటీ వీసీని ఆదేశించారు. విద్యార్థుల నుంచి ఆరోగ్య వివరాలను సేకరించడంతోపాటు.. 18 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. అందులో భాగంగా ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో 6,500 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించగా వారిలో 1200 మందికి దృష్టి లోపాలు, కంటి సమస్యలు ఉన్నట్టు గుర్తించి వారిలో కొందరికి శుక్రవారం కళ్లద్దాలను పంపిణీ చేశారు. 600 మంది విద్యార్థులకు ఎనిమియా ఉందని గుర్తించి వారికి కూడా అవసరమైన మందులను అందజేయ నున్నట్టు మంత్రి సబిత తెలిపారు. విద్యార్థులకు నిర్ణీత కాలానుగుణంగా పరీక్షలను నిర్వహిస్తూ వాటి ఫలితాలను ప్రత్యేక పోర్టల్‌లో నిక్షిప్తం చేయనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు.

# వ్యవసాయం తర్వాత అతిపెద్ద రంగం చేనేత

- నేతన్నల కష్టాలు, కన్నీళ్లపై సిఎంకు పూర్తి అవగాహన
- పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్



పద్మశాలీ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (తుర్కయాంజాల్), అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేత కార్మికుల ఆత్మహత్యలు చూసి కెసిఆర్ కన్నీళ్లు పెట్టుకున్నారని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. వ్యవసాయం తర్వాత రెండో అతిపెద్ద రంగం చేనేత, జౌళి రంగం అని ఆయన తెలిపారు. ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలోని బిఎంఆర్ సార్థ కన్వెన్షన్‌లో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణలను, ఇరువురు కార్పొరేషన్ చైర్మన్లకు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి లోని మన్నెగూడలో నిర్వహించిన పద్మ శాలీ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ రంగంపై కేసీఆర్‌కు మొదట్నుంచి అవగాహన ఉంది. దుబ్బాకలో హైస్కూల్‌లో చదువుకున్న సమయంలో పద్మశాలీ ఇంట్లో ఉండేవారు. అప్పట్నుంచే చేనేత కళాకారుల కన్నీళ్ల గురించి కేసీఆర్‌కు తెలుసు. భూదాన్‌పోచంపల్లిలో ఒకటే వారంలో ఎనిమిది మంది చేనేత కళాకారులు ఆత్మహత్య చేసుకున్నారు. కేసీఆర్ చలించిపోయి, జోలేపట్టి డబ్బులు సేకరించి, లక్ష రూపాయాల చొప్పున ఇచ్చారు. ఎవరూ చావొద్దు. తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని కుల వృత్తులను కాపాడుకుంటామని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పుడు చేనేత కళాకారులను కేసీఆర్ ఆదుకుంటున్నారు. సిరిసిల్లలో కూడా నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. సిరిసిల్ల గోడల మీద రాతలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. నేతన్న చావొద్దు.. నీ కుటుంబం ఉసురు పోసుకోవద్దని నాటి కలెక్టర్ రాయించి, ఆత్మస్థైర్యం నింపారు. సిరిసిల్లలో తొమ్మిది మంది నేతలు బలవన్మరణం పాల్పడితే.. వారిని ఆదుకోవాలని నాటి ముఖ్య మంత్రికి కేసీఆర్ లేఖ రాశారు. కానీ స్పందించలేదు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా టీఆర్ఎస్ నుంచి రూ. 50 లక్షలు ఇచ్చి సూక్ష్మ రుణాలు ఇవ్వండి. ఆత్మహత్యలు ఆపండి అని కేసీఆర్ నాటి అధికారులను ఆదేశించారు. ఆనాడు మీ కష్టాలను అర్థం చేసుకుని, 2014లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేనేత, జౌళి బడ్జెట్‌ను రూ. 70 కోట్ల నుంచి రూ. 1200 కోట్లకు పెంచారు. చేనేత, జౌళి శాఖకు ఇప్పటివరకు రూ. 5,752 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి అధికారులను పిలిచి సీఎం సమీక్షించారని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. నెలకు ఎంత ఆదాయం వస్తున్నదని అడిగారు. మీ డిజైన్లను కాపీ కొడితే కఠినంగా కేసులు పెట్టి, లోపల వేయించే బాధ్యత తీసుకుంటాను. అవసరమైతే చట్టాల్లో మార్పులు చేసే దిశగా ముందుకు వెళ్తామన్నారు. చేనేతమిత్ర ద్వారా నలభై శాతం నూలు, రసాయనాల మీద సబ్సిడీ ఇస్తున్నాం. పాత బకాయిలు ఉంటే వాటిని కూడా సంపూర్ణంగా విడుదల చేయిస్తామన్నారు. నేతన్నకు చేయూత అనే కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ పథకం ద్వారా కరోనా సమయంలో 26 వేల మంది కార్మికులకు లాభమైందని కేటీఆర్ తెలిపారు




# సుస్థిర వ్యవసాయమే లక్ష్యం

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో సుస్థిరతర వ్యవసాయమే తమ లక్ష్యమని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి చెప్పారు. అందుకు కాలానుగుణంగా అవసరమైన పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని ఉద్యాన శిక్షణా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రైతుల ఆదాయం పెరగాలని, పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరగాలనేదే సీఎం ఆకాంక్ష అన్నారు. నూనె గింజల సాగు ప్రోత్సాహంలో భాగంగా రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, ఇందుకు ఈ ఏడాది 1.78 లక్షల ఎకరాల్లో వేయనున్నట్లు వివరించారు. ఇప్పటి వరకూ 30.849 ఎకరాల్లో సాగు జరిగిందని తెలిపారు. ఈ సాగు చేసే రైతుల ప్రోత్సాహం, సూక్ష్మ సేద్య పరికరాల కోసం నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాల వారీగా ఆయిల్ పామ్ సాగుకు అనువైన భూమి, పంటల వివరాలపై అధికారులు సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. మొక్కలు నాటే సమయంలో సేంద్రీయ ఎరువులు వాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంపెనీలు ప్రతీ వెయ్యి ఎకరాలకు ఒక సిబ్బందిని యిమించుకోవాలని తెలిపారు. కాగా రానున్న యాసంగిలో పత్తి సాగు వైపు దృష్టి సారించాలన్నారు. అంతేకాకుండా శనగలు, వేరుశనగ, మొక్కజొన్న, నువ్వులు, ఆవాలు సాగును ప్రోత్సహించాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల కోసం ఏమి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి

## బిసి పొలిటికల్ జెఏసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రాష్ట్రంలోని బీసీలకు ఏమీ చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. నాంపల్లిలోని అమరవీరుల స్థూపం దగ్గర శుక్రవారం ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ జేఏసీ నాయకులు సత్తార్ సాహెబ్, గంగపురం పద్మ, అంజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం యుగంధర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1200 మందికిపైగా బీసీలు ఆత్మబలిదానాలు చేసుకున్నారని .. అమరుల త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ బీసీలకు ఏమీ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధికి ఎనిమిదిన్నరేళ్ల కాలంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. బీసీ ఫెడరేషన్లు, కార్పొరేషన్లు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా అన్యాయం చేశారని విమర్శించారు.

# టిఆర్ఎస్ నేతలు దిగజారి వ్యవహరిస్తుంటే సిఎం కెసిఆర్ ఏం చేస్తున్నారు?

- బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** బతికి ఉన్న వ్యక్తికి సమాధి కట్టడం టిఆర్ఎస్ పతనానికి నాంది అని బిజెపి ఎంపి లక్ష్మణ్ అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు మునుగోడులో సమాధి కట్టి టిఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్టీ శ్రేణులు దిగజారి వ్యవహరిస్తుంటే సిఎం కెసిఆర్ ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఫ్లోరోసిస్ పేరుతో టిఆర్ఎస్ చేస్తున్న రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. దళిత ముఖ్యమంత్రి నుంచి దళిత బంధు వరకు కెసిఆర్ ఎన్నో హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారన్నారు. మునుగోడు ప్రజలు టిఆర్ఎస్‌కు సమాధి కడతారన్నారు. జెపి నడ్డాకు సమాధి కట్టడంపై కెసిఆర్, కెటిర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. బతికి ఉండగా సమాధి కట్టి ప్రజలకు ఏం సందేశం ఇవ్వదలిచారన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామి అమలు కాలేదన్నారు. కెసిఆర్‌కు సమాధి కట్టి రాజకీయాలు చేయాలన్న కుసంస్కారం తమకు లేదన్నారు. ఉద్యమకారులంతా టిఆర్ఎస్‌ను వదిలేసి బిజెపిలో చేరుతున్నారన్నారు. సక్రమంగా పరీక్షలునిర్వహించలేని దుస్థితిలో టిఆర్ఎస్ సర్కారు ఉందన్నారు.

# తమ్ముడికే ఓటేయ్!

## ఎంపి కోమటిరెడ్డి ఆడియోతో కాంగ్రెస్‌లో గందరగోళం.. రాహుల్‌గాంధీకి ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా భువన గిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీరు కాంగ్రెస్ శ్రేణులను గందరగోళానికి గురి చేస్తుంది. మునుగోడు ఉప ఎన్నికల్లో సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి తరుపున పోటీచేస్తున్నారు. అయితే మునుగోడు ఉప ఎన్నికలలో పార్టీ చూడకుండా నా సోదరుడు రాజగోపాల్‌రెడ్డికి మద్దతు ఇచ్చి ఓటు వేయాలని మంచి చెడు సమయాల్లో రాజగోపాల్‌రెడ్డి అందుబాటులో ఉంటూ సాయం చేస్తాడు. నాకు పిసిసి అధ్యక్ష పదవి వస్తుంది. అధ్యక్ష పదవి వచ్చిన తరువాత రాష్ట్రంలో పాదయాత్ర చేస్తానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఒక్కరిని ఆదుకుంటాను అంటూ ఆడియోలో వెంకటరెడ్డి మాట్లాడారు. ఈ ఆడియో వైరల్‌గా మారింది. మరోవైపు కాంగ్రెస్ వర్గాల్లో ఆందోళన రేపుతుంది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆడీయో వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేసేందుకు కాంగ్రెస్ నేతలు సన్నద్ధమయ్యారని సమాచారం,కాగా, గాంధీ భవన్ వద్ద కోమటిరెడ్డి వెంకట రెడ్డి దిష్టి బొమ్మను పలువురు కార్యకర్తలు దగ్దం చేశారు.

# హైదరాబాద్‌లో పట్టుబడిన రూ. 1.10 కోట్ల హవాలా సొమ్ము


టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డ హవాలా నగదు.

## నలుగురు నిందితుల అరెస్టు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికల వేళ రాష్ట్రంలో హవాలా రాకెట్ హవా ధూంధాంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు పదిచోట్ల హవాలా నేరగాళ్లు పట్టుబడగా తాజాగా హైదరాబాద్ లోని షా.ఇనాయత్ గంజ్ పరిధిలో కోటీ పది లక్షల 73 వేల 400 రూపాయల భారీ నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా నలుగురు నేరగాళ్ల అరెస్టయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి శుక్రవారం మీడియాకు వెల్లడించారు.
గోషామహల్ ప్రాంతం లోని చుడీబజార్‌కు చెందిన కమ్లేష్ కుమార్ (47) ప్లాస్టిక్ వస్తువుల వ్యాపారి. అయితే ఇందులో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో ఇతను పక్కదారి పట్టి హవాలా నగదు సరఫరా చేసేందుకు నిర్ణయించాడు. నగరంలో హవాలా నగదు పంపిణీ చేసే వారితో చేతులు కలిపి అడ్డదారిలో నగదును హైద రాబాద్‌లో ని అనేక ప్రాంతాలలో పంపిణీ చేయసాగాడు. ఈ క్రమంలో ఇతను తనకు సన్నిహితంగా వుండే షా..ఇనాయత్‌గంజ్‌కు చెందిన అశోక్ కుమార్ (35), ఘాన్సీ బజార్‌కు చెందిన రాహుల్ అగర్వాల్ (28), రతన్ సింగ్ (25)లను కూడా తనతోపాటు కలుపుకున్నాడు. ఇలా నలుగురు కలిసి కొంత కాలంగా నగరంలో హవాలా నగదు పంపిణీ చేయసాగారు. కాగా ఈ గోల్‌మాల్ వ్యాపారంపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందంతోపాటు షా.ఇనాయత్ గంజ్ పోలీసులు గురువారం రాత్రి ఈ ముఠాపై నిఘా వుంచారు. ఈ ముఠా జుమ్మెరాత్ బజార్‌లో వు న్నట్లు సమాచారం అంద గా దాడిచేసి నలుగురిని పట్టుకుని వారి వద్ద వున్న కోటీ పది లోల 73 వేల 400 రూపాయల నగదును జప్తు చేశారు. ఇదే సమయంలో వీరు ప్రయాణించిన కారును కూడా జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం షా.ఇనాయత్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

## శాసన మండలి భవనం సమీపంలో
# తపంచాల కలకలం
### చెత్త కుప్పలను తొలగిస్తుండగా పారిశుధ్య సిబ్బందికి మూడు తపంచాలు లభ్యం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనమండలి సమీపంలో చెత్తకుప్పలో శుక్రవారం మూడు తపంచాలు లభించడం కలకలం రేపాయి. మండలి సమీపం లో కొంతకాలంగా పిచ్చిమొక్కలతో పాటు అందంగా కనిపించేందు కోసం ఏర్పాటు చేసిన మొక్కలు బాగా పెరిగిపోయాయి. దీంతో పిచ్చి మొక్కలను తొలగించి ఏపుగా పెరిగిన సౌందర్య రక్షణ మొక్కలను కొంతమేర కత్తిరించేందుకు బల్దియా పారిశుధ్య విభాగం సిబ్బంది శుక్రవారం ఉదయం అక్కడికి వచ్చారు. కొందరు సిబ్బంది మొక్కల ను కత్తిరించడం, పిచ్చిమొక్కలను తొలగించడం చేశారు. అనంతరం వాటిని తొలగిస్తున్న సమయంలో అంతకు ముందే అక్కడవున్న చెత్తకుప్పల్లో మూడు తపంచాలు క నిపించడంతో వారు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మొదట వీటిని బొమ్మ తుపాకులుగానే పారిశుధ్య సిబ్బంది భావించినా ఆ తరువాత వాటిని పట్టుకుని చూడగా బరువుగా వుండడంతో నిజమైన తుపాకులేనని నిర్ధారణకు వచ్చారు. దీనిపై బల్దియా పారిశుధ్య సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సైఫాబాద్ పోలీసులు రంగంలో దిగి మూడు తపంచాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తపంచాలు కొన్ని నెలల క్రితం చెత్తకుప్పల మధ్య పడవేసి వుంటారని పోలీసులు భావిస్తు న్నారు. తపంచాలు తప్పు పట్టి వుండడం, వాటిపై వుండాల్సి న గుర్తులను పోలీసులు పరిశీలిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులే వీటిని ఇక్కడ పడవేసి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. తపంచాలలో ఎలాంటి బుల్లెట్లు లేవు. తపంచాలు లభించిన పరిసర ప్రాంతాలలో ఇంకా ఏమైన ఆయుధాలు వుండవచ్చన్న అనుమానంతో ఆ ప్రాంతంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. అయితే ఎక్కడా ఎలాంటి ఆయుధాలు లభించలేదు. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు

- శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర పోలీసు విభాగం దేశానికే రోల్‌మోడల్
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో హోంమంత్రి మహమూద్ అలీ



**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షలో తెలంగాణ పోలీసు విభాగం దేశానికే రోల్ మాడల్‌గా వుందని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని, తీవ్రవా దాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని, కఠినంగా అణచివేస్తామని ఆయన చెప్పారు. నగరంలోని గోషా మహల్‌లో గ ల శివకుమార్‌లాల్ పోలీసు స్టేడియంలో శుక్రవారం నాడు జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద హోం మంత్రి పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భ ద్రతలు భేషుగ్గా వున్నాయని, ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. ఇదే సమయంలో సమాజాన్ని పట్టి పీడిస్తున్న వైట్ కాలర్ నేరాలను అ దుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఎనిమిదేళ్లు గడిచిందని, ఈ క్రమంలో రాష్ట్రం అన్ని రంగా ల లో పురోగమిస్తుందని, ఎక్కడా చిన్నపాటి ఘట నలు కూడా లేకుండా చూడడంలో పోలీసులు సఫలీకృతులయ్యారని ఆయన తెలిపారు. నగరంలో ఈ ఏడాది ముగి సిన బోనాల వేడుకలు, గణేష్ ఉత్స వాల సహా అన్ని పండగలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన అన్నారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 264 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారని, వీరందరికి అమరవీరుల సంస్మరణ సందర్భంగా నివాళులు అర్పిస్తున్నట్లు హోం మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పోలీసు శాఖకు సిఎం కె సిఆర్ అన్ని విధాల ప్రాధాన్యతను ఇస్తున్నారని, పోలీసుల సంక్షేమం కోసం సర్కారు అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. డిజిపి మహేం దర్ రెడ్డి మా ట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించిన రాష్ట్ర పోలీసులు ఇదే సమయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందంజలో వున్నా రని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకం పోలీసు సేవలు లభించేలా ఏర్పాటు చేశామని, పోలీసుల్లో జవాబుదారితనాన్ని పెంచడంతో పా టు అన్ని చోట్ల పారదర్శకత వుండేలా చూస్తున్నామని, స్నేహపూర్వక పోలీసు సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 15 లక్షల సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టు కున్నామని, ఇం దులో భాగంగా ఇప్పటికే సుమారు పది లక్షల సిసి టివిలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. సైబర్ నేరాల నివారణకు ఐ4సి ఏ ర్పాటుతో పాటు ఫ్యూచర్ టెక్నాలజిని దృష్టిలో వుంచుకుని రూపొందించిన సిసిటిఎన్ఎస్ 2.0 వెర్షన్‌ను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. శాంతి భద్రతల పరిర క్షణకు అధునాతన సాంకేతిక హంగులతో ఏర్పాటైన కమాండ్ కంట్రోల్ అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌పి చీఫ్ అభిలాష్ బిస్త్‌తో పాటు నగర ఇంఛార్జి శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా ఇదే సభలో పలువురు విశ్రాంత డిజిలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి పోలీసు అమరవీరుల పేరిట ము ద్రించిన అమరులు వారు అన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## బిగ్ సి డబుల్ ధమాకా ఆఫర్లు
### సంస్థ సిఎండి బాలుచౌదరి




**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దీపావళి సందర్భంగా బిగ్ సి తమ వినియోగదారులకు ఆకర్షణీయమైన డబుల్ ధమాకా ఆఫర్లను అందిస్తోంది. ఈ విషయాన్ని శుక్రవారం సంస్థ ఫౌండర్, సిఎండి యం బాలుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డబుల్ ధమాకా ఆఫర్‌లో ప్రతీ స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై 1,999 రూపాయల విలువగల ఇన్‌బేస్ ఇయర్ బడ్స్ ను కేవలం 199 రూపాయలు లేదా, 3,999 రూపాయల విలువగల స్మార్ట్ వాచ్‌ను కేవలం 999 రూపాయలకు మరియు దీనితోపాటు ప్రతీ స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై 7,900 రూపాయల వరకూ ఇన్స టెంట్ డిస్కౌంట్ కూడా అందచేస్తామని వెల్లడించారు. అలాగే ప్రతీ స్మార్ట్ టివి కొనుగోలుపై 11,499 రూపాయల విలువగల ఫింగర్స్ బార్ స్పీకర్ ఊఫర్స్‌తో పాటు 4,999 రూపాలకేనని మరియు 3,000 రూపాయల వరకూ ఇన్స టెంట్ డిస్కౌంట్ కూడా అందిస్తామన్నారు. అలాగే ప్రతీ ల్యాప్‌టాప్ కొనుగోలుపై 3,000 రూపాయల ఇన్స టెంట్ డిస్కౌంట్‌తో పాటు, ల్యాప్‌టాప్ బ్యాగ్ ఉచితమని పేర్కొన్నారు. వీటితో పాటుగా బ్రాండెడ్ యాసససరీస్‌పై 51 శాతం వరకూ డిస్కౌంట్, ఎస్‌బిఐ ద్వారా మొబైల్స్ కొనుగోలుపై 7.5 శాతం, వన్‌ప్లస్ మొబైల్స్ కొనుగోలుపై 6 వేల రూపాయల వరకూ ఇన్స టెంట్ డిస్కౌంట్, బజాజ్ ఫైనాన్స్ ద్వారా మొబైల్స్ కొనుగోలుపై 7,900 రూపాయల వరకూ ఇన్స టెంట్ క్యాష్ బ్యాక్, ఐఫోన్ మొబైల్స్ కొనుగోలుపై 5 వేల రూపాయలు, శామ్‌సంగ్ మొబైల్స్ కొనుగోలుపై 10 వేల రూపాయలు, వివో మొబైల్స్ కొనుగోలుపై 10 శాతం, అప్పో మొబైల్స కొనుగోలుపై 10 శాతం వరకూ క్యాష్ బ్యాక్ అందిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా ఎటిఎం కార్డుపై ఎలాంటి డౌన్ పేమెంట్ లేకుండా మొబైల్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ టివీ కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందచేస్తున్నట్లు తెలిపారు. గత 20 ఏళ్లుగా మొబైల్స్ రిటైల్ విక్రయాల్లో బిగ్ సి చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 250కు పైగా స్టోర్స్‌తో బిగ్ సి రిటైల్ మొబైల్ విక్రయాల్లో దూసుకుపోతోందని చెప్పారు.

# క్రీడల హబ్‌గా తెలంగాణ
### స్టేడియాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన
### హరియాణ, ఒడిశాకు ధీటుగా ప్రణాళికలు: శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని కీడల హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని శాట్స్ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణ గల క్రీడాకారులకు రాష్ట్రంలో కొదువలేదన్నారు. పాఠశాల స్థాయిలోనే వీరిని గుర్తించి మెరుగైన శిక్షణ ఇప్పిస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. రాష్ట్రంలో క్రీడాకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన తెలియజేశారు.
హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌తోపాటు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గల వాలీబాల్ అకాడమీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సైక్లింగ్ వెలోడ్రమ్, గచ్చిబౌలిలోని శాట్స్ షూటింగ్ రేంజ్, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని స్పోర్ట్స్ స్కూల్ ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులైన పేద క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత శిక్షణ, వసతి సదుపాయాలు కల్పిస్తోందని వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సమీప భవిష్యత్‌లో తెలంగాణ నుంచి పీటీ ఉషా, కరణం మల్లీశ్వరీ, నీరజ్ చోప్రా, నిఖత్ జరీన్ వంటి క్రీడాకారులు ఉద్భవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ తెలంగాణ క్రీడాప్రాంగణం ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. గజ్వేల్ స్పోర్ట్స్ విలేజ్ కోసం రూ. 50 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సాఫ్టవేర్ కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు ఒక్కో క్రీడను దత్తత తీసుకుంటే రాష్ట్రంలో క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. నూతన స్పోర్ట్స్ విధానం అమల్లోకి వచ్చాక హరియాణ, ఒడిషా రాష్ట్రాలను అధిగమించి తెలంగాణ రాష్ట్రం దేశ క్రీడారంగంలో అగ్రభాగాన నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## గ్రీనరీలో ఎస్‌బిఐకు గోల్డ్ రేటింగ్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** పర్యావరణ సంరక్షణ విషయమై ఎస్‌బిఐ అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. ఈ దిశగా పనిచేస్తున్న ఎస్‌బిఐకు దీని నిమిత్తం గోల్డ్ రేటింగ్ లభించింది. సిద్దిపేట్‌లోని ఎస్‌బిఐ హైదరాబాద్ ప్రాంతీయ వ్యాపార కార్యాలయం భవనం పర్యావరణ, గ్రీనరీకి (హరిత హారం) అనుగుణంగా ఉండటంతో దీనికి గోల్డ్ రేటింగ్ లభించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హోటల్‌లో శుక్రవారం జరిగిన 20వ గ్రీన్‌బిల్డింగ్ కాంగ్రెస్ లో ఎస్‌బిఐ డిజిఎం జితేంద్రకుమార్‌శర్మ ఈ అవార్డును అందు కున్నారు.

## బ్యాంకులన్నింటికీ ఒకే జాతీయ హెల్ప్‌లైన్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులకు ఒకే జాతీయ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సేవాలోపాల విషయంలో వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఈ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సాధారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలకు సంబంధించిన వ్యవహారాల్లో సమస్యల పరిష్కారానికి వినియోగదారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమస్యలను ఫిర్యాదు చేసేందుకు బ్యాంకులు ఫోన్‌నెంబర్లు పనిచేయడం లేదనే ఫిర్యాదులు పెరుగుతున్నాయి.

# ఎసిబి వలలో ట్రాన్స్‌కో, వ్యవసాయ అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** అవినీతి నిరోధక శాఖ దాడుల్లో తెలంగాణలోని ట్రాన్స్‌కో, వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు చిక్కుకున్నారు. ఓ కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటూ ఇద్దరు ట్రాన్స్‌కో అధికారులు ఎసిబి వలలో పడ్డారు.
ఖమ్మం ట్రాన్స్‌కో పరిధిలోని బూడిదంపాడు సబ్ డివిజన్‌లో మరమ్మతులకు గాను ఒక ఎలక్ట్రికల్ ఏజెన్సీ 6 లక్షల రూపాయలకు కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. ఒప్పందం మేరకు గత ఏడాది జూన్‌లో పని పూర్తి చేయడంతో సంబంధిత ఎలక్ట్రికల్ ఏజెన్సీకి 5 లక్షల రూపాయలను ట్రాన్స్‌కో అధికారులు చెల్లించారు. మిగిలిన లక్ష రూపాయలను పనిలో నాణ్యత పరిశీలించిన తర్వాత చెల్లించుతామని పర్ఫార్మెన్స్ సెక్యూరిటీ కింద తమ వద్దే అట్టిపెట్టుకున్నారు. నిబంధనల ప్రకారం ఏడాది తర్వాత ఆ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది.
అయితే వాటిని చెల్లించాలంటే 30 వేల రూపాయలు లంచం ఇవ్వాలంటూ ఏడీఈ డిమాండ్ చేయడంతో ఆ ఎలక్ట్రికల్ ఏజెన్సీ నిర్వహకులు ఎసిబిని ఆశ్రయించారు. ఈ నేపధ్యంలో ఎసిబి అధికారులు వలపన్ని ఎలక్ట్రికల్ ఏజెన్సీ వద్ద ట్రాన్స్‌కో ఏడీఈ, ఏఈలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. మరో ఎసిబి కేసులో భువనగిరి మండల వ్యవసాయ అధికారి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులకు పట్టుపడ్డారు.
రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌కు చెందిన ఇరువురు వ్యక్తులు భువనగిరి మండలంలోని అనాజిపురంలో ఎరువుల షాపు లైసెన్సు కోసం జూలై 19వ తేదీన మండల వ్యవసాయ అధికారిని సంప్రదించారు. అందుకు అవసరమైన లైసెన్సును ఇచ్చేందుకు 2 లక్షల రూపాయలు లంచం అడిగారు.
దీంతో ఈ ఇరువురు ఎసిబి అధికారులను సంప్రదించారు. ఎసిబి అధికారుల సూచనతో ఇద్దరూ మండల వ్యవసాయ అధికారికి అడ్వాన్స్‌గా లక్ష రూపాయలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

**వామపక్ష తీవ్ర ప్రభావ ప్రాంతాలకు (RCPLWEA) కొరకు 2022-23 రోడ్ అనుసంధాన ప్రాజెక్టు టెండర్ కోరుతూ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన, జాతీయ పోటీ బిడ్డింగ్**

1) ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా 2022-23 సంవత్సరానికి RCPLWEA పథకం క్రింద, CE (R&B) D&P , LWE, RSW, QC, Admn. & RR నిట్ నం.2050/9 ప్రకారం (2వ పిలుపు) (D&P LWE, RSW, QC, Admn. & RR) LWF/EE/DEE/AEE2/2022-23, తేది: 20.10.2022 దిగువ పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఎ) రోడ్డు పనులు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో (2 నం.) మరియు ములుగు జిల్లాలో (2 నం.) బి) బ్రిడ్జి పనులు: కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో (4 నం.) మంచిర్యాల జిల్లాలో (5 నం.) మరియు ములుగు జిల్లాలో (1 నం.). 2) టెండర్ల స్వీకరణకు చివరి తేది: 02.11.2022 తేదీన లేదా ముందుగా సా.4.00 గం.వరకు. టెండరుదారులు. టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సం/- చీఫ్ ఇంజనీర్ (R&B) తరపున, D&P, LWE, RSW, QC, Admn. & RR

DIPR.No.1983-DP/CL/Advt/1/2022-23, తేది: 21.10.2022


# నేటి అర్ధరాత్రి శ్రీహరికోట నుంచి జిఎస్ఎల్వీ మార్క్-3 రాకెట్ ప్రయోగం

- యుకెకి చెందిన 36 ఉపగ్రహాలు అంతరిక్షంలోకి
- ఈ ఉపగ్రహాలతో భారత్‌కూ ఎంతో మేలు
- ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగం ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 21, ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అంతర్జాతీయ అవసరాల కోసం జీఎస్ఎల్‌వీ మార్క్-3 రాకెట్ శనివారం అర్ధరాత్రి నింగికి ఎగరనుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఈ రాకెట్ ద్వారా విస్తృత ప్రయోజనాలను ఆశిస్తోంది. కమ్యూనికేషన్ రంగంలో ప్రపంచంలోని వివిధ దేశాలకు ఈ ప్రయోగం కొత్త ఊపునిస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తు న్నారు. భారత భవిష్యత్ ప్రయోగాలకు ఈ ప్రయోగ విజయం ఎంతో అవ సరంగా చెప్తున్నారు. జీఎస్ఎల్‌వీ మార్క్3 అంటే ఇటీవల బహుళ ప్రచా రంలో బాహుబలిగా పేరుంది. భారత్ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్లలో ఇది ప్రథమస్థానంలో ఉంది. ఈ సారి ఎల్‌వీఎం3 - ఎం2 పేరుతో ఈ రాకెట్‌ను రూపొందించారు. లాంచ్ వెహికల్ మిషన్-3, మోడల్2గా ఈ పేరు పెట్టారు.
43.5 మీటర్ల ఎత్తు, 644 టన్నుల బరువు కలిగిన మార్క్3 రాకెట్ మూడు దశల నిర్మాణం కలిగి ఉంది. ఇందులో రెండు ఘన ఇంధన స్ట్రాపాన్లు మొదటి దశలో అమర్చగా, ఒక్కొక్కటి 200 టన్నుల బరువు కలిగి ఉన్నాయి. రెండో, మధ్యదశలో 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపు తున్నారు. మూడో దశలో 25 టన్నుల అతిశీతల క్రయో ఇంధనాన్ని నింపి ఉన్నారు. ఈ మూడు దశలపైన హీట్ షీల్డ్‌లో ఐదు మీటర్ల వ్యాసంలో 36 కమ్యూనికేషన్ ఉపగ్రహాలను అమర్చి ఉన్నారు. శనివారం అర్ధరాత్రి 12.07 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ భారీ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. కేవలం 20 నిమిషాలలోపే యూకేకి చెందిన ఉపగ్రహాలను భూమికి 601 కిలోమీటర్ల దూరంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. ఈ చారిత్రక ఘట్టాన్ని షిప్ బోర్‌ను ట్రాకింగ్ టెర్మినల్ సిస్టం ద్వారా శాస్త్రవేత్తలు పసిగట్టి ఇస్రోకి సమాచారం అందు తుంది. దీనితో ఈ రాకెట్ ప్రయోగం పూర్తయినట్లు నిర్ధారిస్తారు.

### ఇది వినూత్న ప్రయోగం

శ్రీహరికోట నుంచి ఎన్నో రకాల రాకెట్లను ఎన్నో దేశాల సౌలభ్యం కోసం, మన అవసరాల కోసం ఇస్రో ప్రయోగించిన వ్యటికీ ప్రస్తుతం జరుగుతున్న జీఎస్ఎల్‌వీ మార్క్3 ప్రయోగం ఎంతో వినూత్నం సంతరించుకుంది. భూ, జల, అంతరిక్షాలలో ఈ ప్రయోగం గురించి పరిశోధనలు చేస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ వారు మన రాకెట్ ద్వారా వారి ఉపగ్రహాలను అదీ ఒకేసారి 36 కేఏ మరియు కేయూ బాండ్ ఉపగ్రహాలను ప్రయోగించడం ఒక కొత్త చరిత్ర. మన బాహుబలి రాకెట్ లోఎర్త్ ఆర్బిట్‌లో 10 టన్నుల బరువైన ఉపగ్రహాలను క్షేమంగా ప్రవేశపెట్టగలదన్న నమ్మకంతో యూరోపియన్ స్పేస్ ఏజన్సీ శాస్త్రవేత్తలు ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్నారు.
వన్‌వెబ్ సంస్థకు ఇది 14వ ప్రయోగం కాగా, ఇప్పటికే వారు 428 ఉపగ్రహాలను అంతరిక్షంలో చేర్చి ఉన్నారు. మన ఇస్రోతో గత ఏడాది కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇది మొదటి ప్రయోగం. ఈ ప్రయోగం విజయవంతమైతే మరిన్ని మార్క్3 రాకెట్లు వన్‌వెబ్ వారి సౌలభ్యం కోసం ప్రయోగించే అవకాశం ఉంది. ఈ రాకెట్ ప్రయోగం తర్వాత అంతరిక్షంలో ఉపగ్రహాలను విడిచిపెట్టే దృశ్యాలను పసిగట్టడానికి సుదూర ప్రాంతంలో గ్రౌండ్ స్టేషన్ అవసరమైంది. మన ఇస్రో ఒక పెద్ద షిప్‌లోనే ఈ గ్రౌండ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసుకుంది. ఇస్రో, డీఆర్‌డీఓ, ఎన్ఐఓటీ విభాగాలకు చెందిన నిపుణులు, శాస్త్రవేత్తలు అంటార్కిటికా ఖండం అంచులదాకా వెళ్లి గ్రౌండ్ స్టేషన్‌ను అందుబాటులో ఉంచారు. హిందూ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో చెన్నై మహానగరానికి సుమారు 4500 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రౌండ్ స్టేషన్ అంతరిక్షంలోని మన రాకెట్ విన్యాసాలను పసిగట్టనుంది. ఇది ఈ సారి ఒక సరికొత్త పరిణామం. కనీసం రెండు వారాల ప్రయాణం తర్వాత గ్రౌండ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాల్సి న గమ్యాన్ని శాస్త్రవేత్తలు చేరుకున్నట్లు సమాచారం.


శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై అంతరిక్షానికి గురిపెట్టిన ఎల్‌వీఎం-3 ఎం2 (జీఎస్ఎల్‌వీ మార్క్3) రాకెట్

### 'ప్రైవేటు భారతి'కి ఎంతో ఉపయోగం

భారత్‌లో ప్రైవేటు సంస్థలకు ఈ అంతరిక్ష ప్రయోగం ఎంతో ఉపయోగ పడనుంది. ఇప్పటికే ఇస్రో ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందం కుదుర్చుకొని ఉంది. ఎన్ఎస్ఐఎల్‌తో పాటు సీపీఎస్‌సీ ఇస్రోకు అనుబంధంగా రాకెట్ ప్రయోగాలలో కీలకమయ్యాయి. రాకెట్ల నిర్మాణం కూడా కొన్ని ప్రైవేటు సంస్థ లకు ఇటీవల అప్పగించారు.
ఇవన్నీ ఇలా వుంటే యూకేకి చెందిన వన్‌వెబ్ కంపెనీతో భారత ప్రైవేటు సంస్థ భారతి ఇండియాకి భాగస్వామ్యం ఉంది. మన భారతీయ ప్రైవేటు సంస్థ ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను స్వయంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైతే ఇతర సంస్థలకు కూడా వాణిజ్యం కోసం ఉపయోగించే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుతానికి కేవలం యూకే దేశానికి మాత్రమే ఈ 36 ఉపగ్రహాలను ఉపయోగించుకున్నా భవిష్యత్‌లో జరిగే వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగాల తర్వాత మన దేశీయ అవసరాల కోసం ఉపయోగించుకుంటారని చెప్తున్నారు. పైగా భూమికి అతి దగ్గర నుంచి ఈ ఉపగ్రహాల డేటా అందుతున్న కారణంగా డిజిటల్ రంగంలో స్పష్టమైన సాంకేతిక వ్యవస్థ మన దేశానికి అందుబాటులో ఉంటుందని, 5జీ వంటి అత్యున్నత టెలికాం సాంకేతిక వ్యవస్థ కూడా మరింత మెరుగుపడుతుందని నమ్ముతున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే జూన్‌లో చంద్రయాన్-3, 2023 చివరికి మానవ సహిత గగన్‌యాన్‌లను జీఎస్ఎల్‌వీ మార్క్3 తరహా రాకెట్ల ద్వారానే ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ సగర్వంగా ప్రకటించి ఉన్నారు. దీంతో ఈ రాకెట్ ప్రయోగ విజయం కోసం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.


**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పాలక్కడ్**
**విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము**
IIT PALAKKAD

ప్రకటన నెం. Advt. No.IITPKD/ACAD/PHD/02/2022, తేది: 21 అక్టోబరు 2022

1) IIT పాలక్కడ్ వారు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించుచున్నారు: 1) Ph.D. ప్రోగ్రామ్‌లు దిగువ రంగాల్లో (i) బయోలాజికల్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్ (ii) రసాయన శాస్త్రం (iii) సివిల్ ఇంజనీరింగ్ (iv) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (v) డేటా సైన్స్ (vi) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (vii) హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (viii) గణితము (ix) మెకానికల్ ఇంజనీరింగ్ (x) భౌతిక శాస్త్రము మరియు (xi) ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ అండ్ సస్టెయినబుల్ ఇంజనీరింగ్ (ESSENCE).

మరియు

2) రీసెర్చ్ ద్వారా MS దిగువ రంగాల్లో (i) సివిల్ ఇంజనీరింగ్ (ii) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (iii) డేటాసైన్స్ (iv) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (v) మెకానికల్ ఇంజనీరింగ్ మరియు (vi) ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ అండ్ సస్టెయినబుల్ ఇంజనీరింగ్ (ESSENCE).

వివిధ సంస్థల ద్వారా నిధులు సమకూర్చబడే దిశగా స్పాన్సర్ చేయదగు రీసెర్చ్ ప్రాజెక్టుల యందు రీసెర్చ్ పొజిషన్లు కూడా లభ్యంగా గలవు.

**ఒక విభాగం యొక్క అన్ని రంగాలకు SC/ST అభ్యర్థులు దరఖాస్తు చేసికొనవచ్చును.**

ప్రవేశ స్థాయిలు, రీసెర్చ్ రంగాలు మరియు ఇతర వివరములు వెబ్‌సైట్ https://resap.iitpkd.ac.in పై లభ్యంగా గలవు.

**ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తునకు చివరి తేది: 26 అక్టోబరు 2022**

డీన్ (అకాడమిక్స్)

CBC 21369/12/0004/2223



**భారత ప్రభుత్వము**
**మంత్రివర్గ సచివాలయము**
**ఖాళీల భర్తీ ప్రకటన**

భారత ప్రభుత్వ సంస్థ యందు గల దిగువ పదవికి నేరుగా నియామకం కోసం భారత జాతీయుల నుండి దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి.

| | | |
|---|---|---|
| **పదవి పేరు** | | డిప్యూటీ ఫీల్డ్ ఆఫీసర్ (GD) [గ్రూప్ 'బి' నాన్-గెజిటెడ్] |
| **ఖాళీల సంఖ్య** | | **15** |
| **వేతనము** | | పదవి యొక్క కనీస వేతనము రూ.44,900/- స్థాయి-7గా ఉంటూ అలవెన్సులు CCS (RP) రూల్స్, 2016 ప్రకారంగా ఉంటాయి. |
| **అర్హతా నియమావళి** | **వయస్సు** | 21.11.2022 నాటికి 21 మరియు 30 సంవత్సరాల మధ్య ఉండవలెను. |
| | **విద్యా అర్హతలు** | ప్రభుత్వ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి చైనీస్ భాషలో బ్యాచిలర్స్ డిగ్రీ ఉండవలెను. లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి ఏదేని మాధ్యమంలో చైనీస్ భాషయందు 2 సంవత్సరాల డిప్లొమా. |

సవివరమైన సమాచారం మరియు నమూనా దరఖాస్తు కోసం, దయచేసి 22.10.2022 నాటి ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌ను దర్శించగలరు.

**ముగింపు తేది: 21.11.2022.**

CBC 58101/11/0015/2223





# దీపావళికి టైటిల్ టీజర్ రాబోతోంది

మెగాస్టార్ చిరంజీవి , టాలెంటెడ్ దర్శకుడు బాబీ (కెఎస్ రవీంద్ర) మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజీ కాంబినేషన్‌లో రూప ుదిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ మూవీ మెగా 154.. ఈచిత్రానికి సంబం ధించిన షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఒక యాక్షన్ సీక్వెన్స్ ను చిత్రీకరిస్తున్నారు. మాస్ మహారాజా రవితేజ ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా కమర్షియల్ బొనాంజా అందించ టానికి మెగా మాస్ పూనకాలు తెప్పిం చేలా మెగా 154 రూపుదిద్దుకుం టోంది.. ఈచిత్రం టైటిల్ టీజర్‌ను దీపావళికి విడుదల చేయనున్నట్టు ఇటీవలనే మేకర్స్ ప్రకటించారు. తాజాగా దీనికి సంబంధించిన ముహూర్తం ఫిక్స్ చేశారు.. అక్టోబర్ 24 ఉదయం 11.07 గంటలకు టైటిల్ టీజర్‌ను విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా అనౌన్స్ మెంట్ పోస్టర్‌ను విడుదల చేశ్శారు.. ఈ పోస్టర్‌లో చిరంజీవి మాస్‌లుక్ అభిమానులకు పూనకాలు తెప్పించటం ఖాయంగా కన్పిస్తోంది.. పోస్టర్‌పై బాస్ వస్తున్నాడు.. అని రాయటం అంచనాలను మరింత పెంచేసింది. సినిమాను 2023 సంక్రాంతికి విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154 కోసం ప్రముఖ నటులు, అత్యుతన్నత స్థాయి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సుస్మిత కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా ఉన్నారు.

## ఆకట్టుకున్న జోడీ

రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ ఆర్‌ఆర్‌ఆర్.. ఇపుడు జపాన్ భాషల్లో విడుదల కానుంది.. ఈక్రమంలో మేకర్స్ జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తున్నారు. ఒకవైపు ప్రమోషన్లలోఉంటూనే మరోవైపు హాలిడే ట్రిప్‌న ఎంజాయ్ చేస్తున్నారు. కాగా చరణ్, ఉపాసనతో ఎన్టీఆర్, రాజ మౌళి కుటుంబాలు ఔటింగ్ డిన్నర్‌లతో సరదాగా గడుపుతున్నారు. ప్రతి విష యాన్ని ఇక్కడి మీడియా హైలెట్ చేస్తూ



వస్తోంది.. దీంతో ఆర్‌ఆర్‌ఆర్‌కు కావాల్సి నంత పబ్లిసిటీ వచ్చేస్తోందని అంటు న్నారు. వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటో లను కొన్నింటిని దర్శకధీరుడు రాజమౌళి తన కెమెరాతోక్లిక్ మన్పిం చారు. ఇదే విషయాన్ని ఉపాసన తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. 'తామిద్దరం కలిసి దిగిన ఫొటోను రాజమౌళి స్వయంగా క్లిక్ చేశారని, ఈ ఫొటో తమకు మెమో రబుల్ చిత్రంగా ఉంటుందని ఉపాసన పేర్కొన్నారు. దీంతోపాటు విత్ లవ్ ఫ్రం టోక్యో' అంటూ లవ్ సింబల్‌తో ఆర్‌ఆర్‌ఆర్ జపాన్ హ్యాష్‌టాగ్ చేస్తూ పోస్ట్‌చేశారామె.

## 'హరహర మహదేవ్'



పాన్‌ఇండియన్ సినిమాగా హరహర మహదేవ్ అన్ని భాషల్లో విడుదల కానుంది. ఈక్రమలో ఈమూవీ తెలుగు పోస్టర్‌ను హైదరాబాద్‌లో కింగ్ అక్కినేని నాగార్జున విడుదల చేశారు. జీస్టూడియోస్ తెరకెక్కిస్తోంది. ఇప్ప టికే టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఇందులోశివాజీ మహారాజ్ పాత్రలో సుబోధ్ భావే బాజీ ప్రభు దేశ్‌పాండే పాత్రలో శరత్ కేల్కర్ నటిస్తున్నారు. ఈచ్తిరం కోసం ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరాఠీలో తెరకెక్కించిన ఈచిత్రం తొలిసారిగా వివిధ భాషల్లో విడుదల చేస్తున్నారు.. దేశవ్యాప్తంగా ఈచిత్రాన్ని ఐదు భాషల్లో విడుదలచేస్తున్నారు. నాగార్జున మాట్లాడుతూ, ఈచిత్రం పోస్టర్‌ను విడుదల చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ గురించి చిన్నపుడు చదువుకున్నానని, ఈ కథను ఇపుడు తెలుగుప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఆయనే కథనే కాకుండా శివాజీమహారాజ్ స్నేహితుడైన బాజీ ప్రభు దేశ్ పాండే కథను కూడ చూపించబోతున్నారని అన్నారు. ఈసినిమాకోసం తాను కూడ ఆతృతగా ఎదురుచూస్తున్నానని అన్నారు. జీస్టూడియోస్ శ్రీ గణేష్ మార్కెటింగ్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రానికి అబిజిత్ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 25న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## పోలీసుల సవాళ్లు, కష్టాల 'సంఘర్షణ'



పోలీసు డ్యూటీ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు. అది ఒక సామాజిక బాధ్యత అని నమ్మి. తమ కుటుంబాలతో గడిపే సమయం లేకున్నా సరే సమాజ సేవలో నిమగ్నమై తమ విధులను నిర్వర్తించే పోలీసులు ఎందరో ఉన్నారు. అంతేకాదు పోలీసులు తమ విధుల్లో శారీరకంగానే మానసికంగా కూడ చాలా ఒత్తిడికి గురవుతారు. కార్యనిర్వహణలో భాగంగా పోలీసు లు ఎదుర్కొనే సవాళ్లు, వాళ్లు పడుతున్న సంఘర్షణల ఆధారంగా తెలుగులో పూర్తిస్థాయిలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సంఘర్షణ'. పోలీసు అమరవీరులు దినోత్స వం పురస్కరించుకుని ఈచిత్రంలోని టైటిల్ సాంగ్‌ను ప్రముఖ దర్శక, నిర్మాత సానా యాదిరెడ్డి స్వయంగా విడుదల చేశారు. ఈసినిమా ద్వారా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరవుతారని అన్నారు కాగా ఈచిత్రాన్ని తెరకెక్కించటానికి స్వయంగా ఓ పోలీసు వి.సిద్ధార్ధ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించటం విశేషం.. ఫరెవర్ ఫెంటాస్టిక్ ఫిలిం బ్యానర్‌పై ఎస్‌కె కాజా పాషా సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి ఈదులకంటి చిరంజీవి గౌడ్‌నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాతో విజయ్‌కుమార్, రమ్య, మధు, రవి తదితరులు నూతన నటీనటులుగా పరిచయం అవుతున్నారు. వరికుప్పల యాదగిరి సంగీతం అందిస్తున్నారు. హరి రామకృష్ణ, ప్రవీణ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.

## ఆయన పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటా



**హీరో కార్తీ, అభిమన్యుడు ఫేమ్ దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మిస్తున్న చిత్రం సర్దార్.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొంది, శుక్రవారం విడుదలైన సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రంలో రాశీఖన్నా, రజిషా విజయన్ హీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడులైంది.. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈసినిమాను తెలుగు రాష్ట్రాలోలన భారీగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా హీరో కార్తీ మీడియాతో మాట్లాడారు.**

**పొన్నియిన్ సెల్వన్‌తో బ్లాక్‌బస్టర్ అందుకుని కొద్దిగ్యాప్ తర్వాత ఈసినిమా చేశారు. ఎలా అన్పిస్తోంది?**

పొన్నియిన్ సెల్వన్ సమ్మర్‌కి రావాలి.. కొంచెం ఆలస్యంగా వచ్చినా గొప్ప విజయాన్ని అందుకుంది. దాని తర్వాత ఒక సినిమా తీసుకురావాలని కచ్చితంగా కొత్తగా స్పెషల్‌గా ఉండాలని అలా ఇండియన్ స్పై థ్రిలర్‌గా సర్దార్‌ను తీసుకొచ్చాంది.. ఇందులో మొదటిసారి తండ్రీ కొడుకులుగా నటించాను. కథ ప్రకారం చాలా గెటప్స్ ఉంటాయి.. ఇప్పటి వరకు నేర్చుకున్నది ఒక పరీక్షలా ఉంది (నవ్వుతూ).. ఒక గ్రామంలో పెరిగిన రంగస్థల నటుడు గూఢచారిగా మారి ఏంచేశాడనేది దర్శకుడు అద్భుతంగా చూపించారు.. 1980లో జరిగే కథ.. ఆ ప్రపంచాన్ని చాలా వండం ఫుల్‌గా తీశారు.. ఈసినిమా కోసం చాలా పరిశోధన చేశ్శారు. మిత్రన్ అభిమన్యుడులో డిజిటల్ క్రైమ్ వరల్డ్‌ను చూపించారు. అది చాలా కొత్తగా షాకింగ్‌గా అన్పించింది కూడ.. సర్దార్‌లో కూడ చాలా ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. ట్రైలర్‌లో ఒక ఫైల్ మిస్సింగ్ గురించి చూపించాం కదా.. అందులో మనం బ్రతకటానికి కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. సర్దార్ కథ వినకముందు దాని గురించి ఆలోచన లేదు.. ఈ సినిమా చూసిన తర్వాత కొన్ని మామూలు అలవాట్లు మార్చుకుంటారనే నమ్మకం ఉంది.

**తండ్రి పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

60 ఏళ్లలో శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయని మా నాన్న గారిని అడిగాను.. అయితే ఆయనకు యోగా అలవాటు ఉంది. దాని వలన ఆయన శరీరంలో ఎలాంటి మార్పులు లేవు.. నాజర్‌గారిని అడిగాను. మెట్లు ఎక్కటం కష్టంలో కొంచెం ఇబ్బంది , అలాగే మాట్లాడినపుడు నోటి ఎక్కువ గాలి వస్తుందని కొన్ని విషయాలు చెప్పారు. గెటప్ వేసుకుంటే ఓల్డ్ మ్యాన్ లా కన్పించవచ్చు. కానీ సర్దార్ యాక్షన్ కూడ చేయాలి.. సర్దార్‌కి పోలీసు పాత్రలకు మధ్య స్పష్టమైన తేడా చూపించాలి.. ఈ సినిమాను చాలా ఎంజాయ్ చస్తూ చేశా.. ఖైదీ సినిమా చేసినపుడు ఒక హాలీవుడ్ సినిమాకు ధీటుగా ఉండాలని తీశాం.. సర్దార్‌ను కూడ అలా ఒక హాలీవుడ్ మూవీలా ప్రెజెంట్ చేశాం.. నా కెరీర్‌లో ఇది సవాల్‌తో కూడిన పాత్ర. కెమెరామెన్ జార్జ్ కొత్త ప్రపంచం చూపించారు. 1980 వరల్డ్‌ని సృష్టించారు..

**సర్దార్‌కథ యదార్ధ సంఘటనల స్ఫూర్తి ఆధారంగా ఉంటుందా?**

సర్దార్ పాత్ర రియల్ క్యారెక్టర్ స్ఫూర్తితో డిజైన్ చేశారు. ఇక్కడ పుట్టిన ఒక రంగస్థళ నటుడు పాకిస్తాన్‌లో జనరల్‌గా పనిచేశారు. దీని స్ఫూర్తిగా సర్దార్ కథను రాశారు.

**ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కూడ నచ్చుతుందా?**

ఇది అందరికీ నచ్చే సినిమా.. దీపావళికి కుటుంబం అంతా కలిసి ఎంజాయ్ చేయొచ్చు.. ఇందులో లైలా పాత్రకి ఒక కొడుకు ఉంటాడు.. ఆ పాత్రలో చాలా హ్యూమర్ ఉంటుంది. స్పై వరల్డ్‌ని నమ్మేలా చేసి పాత్రది.. సర్దార్ లాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి.. అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది.

**సర్దార్ లాంటి సినిమాకు పాన్ ఇండియా అవకాశం ఉంది కదా?**

అవును. యూనివర్సల్ అప్పీల్ ఉన్న సినిమా ఇది. ఈసినిమాలోవిలన్‌గా నటించిన చంకీపాండేగారు మొదటిరోజు నుంచి ఇది పాన్‌ఇండియా సినిమా అనే చెబుతున్నారు. ఇపుడు హిందీలోకొన్ని సినిమాలు విడుదలకు రెడీగా ఉన్నాయి. ఒక వారం తర్వాత బాలీవుడ్‌లో విడుదల చేయాలనే ఆలోచన ఉంది..

**తెలుగులో నేరుగా ఎపుడు సినిమా చేస్తున్నారు?**

కొన్ని కథలు వింటున్నాను.. నిజానికి తెలుగు నాకు వేరే పరిశ్రమ అనుకోను.. ఇది నా సొంత ఇల్లు. అమ్మ ఇంటి నుంచి పిన్ని ఇంటికి వచ్చినట్టే ఉంటుంది (నవ్వుతూ)

**ఈచిత్రాన్ని తెలుగులో నాగార్జున విడుదల చేశారు కదా ఎలా అన్పించింది?**

నాగార్జున అన్నయ్య ఉంటే చాలా హాయిగా ఉంటుంది. సినిమాకు కావాల్సి న అన్నీ ఆయనే చూసుకుంటారు. నన్ను చాలా ప్రేమిస్తారు. ట్రైలర్ చూసి చాలా ప్రామిసింగ్‌గా ఉన్నావ్ అని మెసేజ్ పెట్టారు. ఆయన పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను.

**ఈచిత్రం పట్ల మీ సోదరుడు సూర్య ఎలా స్పందించారు?**

అన్నయ్య ట్రైలర్ చూసి చాలా సర్‌ప్రైజ్ అయ్యారు. చాలా పెద్ద సినిమా బలమైన కంటెంట్ ఉన్న సినిమాలా అన్పిస్తోందని చెప్పారు.

**ఖైదీ 2 ఎపుడు?**

విక్రమ్ తర్వాత దీనిపై మరిన్ని అంచనాలు పెరిగాయి. త్వరలోనే చేస్తాం.

vaartha.com

## స్టైలిష్ లుక్‌లో 'యంగ్ టైగర్'

యంగ్ టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళి ఈ ముగ్గురూ కలిసి వారుచేసిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీ జపాన్ వెర్షన్ రిలీజ్ కోసం అక్కడకు వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా వీరిపై అంతులేని ప్రేమతో మంచి స్వాగతం దక్కింది వీరికి.. రెండో



రోజుకూడ బిజీగా ఉన్నారు. అయితే తాజాగా శుక్రవారం యంగ్ టైగర్‌ఎన్టీఆర్ తన మరో స్టైలిష్ లుక్స్‌తో అభిమాను లకు షేర్ చేసుకున్నారు. గాగుల్స్, టీ షర్ట్‌తో మంచి సూపర్ స్టైలిష్‌గా ఉన్నా రు. అంతేకాదు స్లిమ్‌గా కూడ కన్పిస్తు న్నారాయన.. దీంతో తారక్ షేర్ చేసిన ఫొటోలు అభిమానుల్లో ఆనందం నిం పారు. అంతేకాదు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి..ప్రస్తుతం ఆయన జపాన్‌లో ఆర్‌ఆర్‌ఆర్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు.అవిపూర్తయ్యాక ఇక్కడకు వచ్చిన తదుపరి ప్రాజెక్టుల్లో షూటింగ్‌కు హాజరుకానున్నారు.

## స్వేచ్ఛ, పూర్తి మద్దతు ఇచ్చే వ్యక్తితోనే..



'అతిలోకసుందరి' శ్రీదేవి కూతరు జాన్వీకపూర్... తన తల్లి గురించి ఆసక్తి కరమైన వ్యా ఖ్యలు చేసింది. తన తల్లిదండ్రుల బాండింగ్ గురించి ప్రధానంగా చెప్పుకొచ్చింది. తాను ప్రేమించే వ్యక్తి, పెళ్లి చేసుకోవాలి అనుకుం టున్న వ్యక్తి తప్పకుండా తనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరుకుం టున్నట్టు తెలిపింది.. నా తల్లి ఏ పనిచేసినా కూడ ఆమెకు మద్దతు గా నాన్నగారు ఉన్నారు. ఆమెకు ప్రతి విషయంలో మద్దతుగా నిలవటం వల్లే ఆమె తాను అనుకున్నట్టు జీవించ గలిగారని పేర్కొంది. కాగా తను కూడ అలాంటి స్వేచ్ఛ ఇచ్చి, ప్రతి విషయం లోనూ మద్దతు ఇచ్చే వ్యక్తిని పెళ్లిచేసు కోవాలని కోరుకుం టున్నట్టు తెలిపింది. కెరీర్ పరంగాచూస్తే జాన్వీ ప్రస్తుతం హిందీలో పలు సినిమాలు చేస్తోంది. కాగా వచ్చే ఏడాది అయినా తెలుగులో ఆమె చేస్తుందని అభి మానులు ఆశగా వెయిట్ చేస్తున్నారు.


## 'లెహరాయి' నుంచి పాట

ఎస్ఎల్ఎస్ మూవీస్ నిర్మాణ సంస్థలో రంజిత్, సౌమ్య మీనన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కు తున్న చిత్రం లెహరాయి.. రామకృష్ణ పరమహంస దర్శకుడిగా పరిచయం అవు తున్నారు.. మద్దిరెడ్డి శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ధర్మపురి ఫేం గగన్ విహారి, రావు రమేష్, సీనియర్ నరేష్, ఆలీ నటిస్తున్నారు ఈచిత్రం టైటిల్ చాలా ఫేమస్ అయ్యింది..



టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి నువ్వు వందసార్లు వద్దన్న. అనే మరో పాటను విడుదల చేశారు. హరిచరణ్ ఆలపించారు. ఘంటాడి కృష్ణ సంగీతం అందిస్తు న్నారు. మంచి ఫీల్ ఉన్న కథతో ఈచిత్రం రాబోతోంది. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.


## 'ధమాకా' మాస్ క్రాకర్!



మాస్ మహారాజా రవితేజ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల జోడీగా నటిస్తున్న చిత్రం ధమాకా.. ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం వేగవంతంగా షూటిం గ్ జరుపుకుంటోంది.. రిలీజ్‌కు రెడీ అవుతోంది.. కాగాఈచిత్రం నుంచి మేకర్స్ శుక్రవారం నూతనంగా ఓ మాస్ క్రాకర్ బ్లాస్ట్‌గా సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటిం చారు.. ఈ టీజర్ అయితే మళ్లీ రవితేజ కెరీర్‌లో ఓ సాలిడ్ కంబ్యాక్‌గా నిలిచేలా ఉంటుందని అన్పిస్తోది. తన మార్క్ మాస్ డైలాగులు, ఫైట్స్ తో సాలిడ్‌గా కన్పిం చారు.. టీజర్‌లో తన కామెడీ టైమింగ్ కూడ మళ్లీ చాన్నాళ్లకు కన్పిస్తోంది. రవితేజ ఇందులో రెండు డిఫరెంట్ లుక్స్ లో అలరించనున్నారు. ఒకట పక్కా మాస్‌గా మరొకటి మంచి స్టైలి ష్, క్లాసిక్‌గా కన్పిస్తు న్నారు.. దీపావళికి రవితేజ అభిమా నులకు ఈ టీజర్ మంచి ట్రీట్ ఇచ్చిందనే టాక్ విన్పిస్తోంది.

## ఓటిటి కబుర్లు

### ముందుగానే రాబోతున్న స్వాతిముత్యం




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో బెల్లంకొండ గణేష్ , ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు అనే విషయం తెలిసిందే..మరో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తమ్ముడు కూడ.. కాగా బెల్లంకొండ గణేష్ తొలిసారిగా హీరోగా నటించిన చిత్రం 'స్వాతిముత్యం'.. ఈచిత్రానికి లక్ష్మణ్ కె.కృష్ణ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో యంగ్ హీరోయిన్ వర్షబొల్లమ్మ హీరోయిన్‌గా మెప్పించింది.అప్పట్లో అక్టోబర్ 28నుంచి స్ట్రీమింగ్ కానుంది ప్రకటించారు. కానీ ఇపుడు మేకర్స్ ఆ డేట్‌కుముందుగానే స్ట్రీమింగ్ అవుతుందని ప్రకటించారు. తాజాగా అక్టోబర్ 24 నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతోందని కన్ఫర్మ్‌చేశారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈచిత్రానికి మహతిసాగర్ సంగీతం అందించారు.

# కళాకారుల ఆర్థిక పరిపుష్టికి అండగా..



చిత్రకారిణిగా ఎదగాలని కలగన్నారు. మదిలో ఎన్నో వినూత్న ఆలోచనల్ని పోగుచేసుకున్నారు. కానీ సరైన ప్రోత్సాహం అందేలదామెకు. అయినా అక్కడితో ఆగలేదు. తనలాంటి పరిస్థితి వేరొకరికి రాకూడదని.. కళాకారుల్ని ప్రోత్సహించే వేదికను ఆవిష్కరించారు. శరణ్ అప్పారావు. 'అప్పారావు గ్యాలరీస్'తో కళల అభివృద్ధికీ, కళాకారుల ఆర్థిక పరిపుష్టతకు అండగా నిలుస్తోన్న శరణ్‌ని గూర్చి తెలుసుకుందాం..

మాది ఉయ్యూరు జమిందార్ల కుటుంబం మద్రాస్ ప్రెసిడెన్సీ ఉన్నప్పుడే తాతయ్యా వాళ్లు చెన్నైలో స్థిరపడ్డారు. విజయవాడలో బంధువులు ఉన్నారు. నాన్న ఎం.వి.జి. అప్పారావు. దేశం మెచ్చిన టెన్నిస్ ఆటగాడు వింబుల్డన్‌లోనూ ఆడారు. ఆయనకు, తాతయ్యకీ చిత్రకళలంటే ఇష్టం. వాళ్ల నుంచి నాకూ అది పరిచయమైంది. నేనైతే ఆధునిక చిత్రకళ పరంగా ఏదైనా సాధించాలని తపనపడేదాన్ని. నాకు 16 ఏళ్లప్పుడు నాన్న చనిపోయారు. తర్వాత అమ్మ సునీత నన్ను ప్రోత్సహించారు. చెన్నై స్టెల్లా మేరీ కాలేజీలో ఫైన్‌ఆర్ట్స్ చేశా. కళాకారిణిగా నా ఆలోచనలకు మరింత విస్తృతి ఉండాలని హార్వర్డ్, ప్యారిస్‌లోని ఈఎన్ఎస్ఇసి యూనివర్సిటీ, వాషింగ్టన్ డిసిలో పలు కోర్సులు చేశాను. చెన్నై తిరిగొచ్చి చిత్రకారిణిగా కెరియర్ మొదలుపెట్టా. వాషింగ్టన్ డిసిలో పలు కోర్సులు చేశాను. చెన్నై తిరిగొచ్చి చిత్రకారిణిగా కెరియర్ మొదలుపెట్టా, ఆర్ట్ అంటే.. చేత్తో గీసేదొక్కటే కాదు.. ఆకృతులతో, వస్తువులతో, వివిధ రకాలుగా దాన్ని ప్రదర్శించొచ్చు. నేను కుండల్ని వినూత్న రీతిలో కళాత్మకంగా అమర్చేదాన్ని. కానీ అప్పట్లో వాటిని ప్రోత్సహించే వేదికలు చెన్నైలో లేకపోవడంతో గుర్తింపు, ఆదాయం రెండూ లేవు. ఈ కెరియర్‌కు సరిపోతానా అనే సందేహం మొదలైంది. ఆఆలోచనల్లోంచే.. 'నాకు దక్కని ప్రోత్సాహాన్ని నేనే ఇతరులకు ఎందుక్వికూడదూ' అనుకున్నా. అలా 1983లో చెన్నైలో నాన్న పేరుతో 'అప్పారావు ఆర్ట్‌గ్యాలరీస్' మొదలుపెట్టా. నాకప్పుడు 20 ఏళ్లుంటాయి. నా ఆనందం అంతా ఇంతా కాదు. కుటుంబ సహకారం తీసుకోకుండానే ఇది చేయగలిగా. దీనికి పెద్ద మొత్తంలో పెట్టుబడి అవసరం. గ్రిండ్లేస్ బ్యాంక్‌ను సంప్రదిస్తే అతి కష్టమ్మీద వాళ్లు అంగీకరించారు. ఆర్ట్ గ్యాలరీకి రుణాలివ్వడం దేశంలో అదే తొలిసారనుకుంటా. తొలి రెండేళ్లు చెన్నైలోనే పలువురు కళాకారుల్ని ఆహ్వానించి ప్రదర్శనలిచ్చా. సామన్యులూ పెద్ద ఎత్తున వచ్చేవారు. ప్రజాదరణ నా ఉత్సాహాన్ని పెంచింది. దాంతో ఆర్ట్‌గ్యాలరీస్ నిర్వాహకురాలిగా మారిపోయా.

**వందల ప్రదర్శనలు...** తర్వాత ఢిల్లీ, నోయిడాల్లోనూ ఆర్ట్ గ్యాలరీస్ తెరిచా. వీటిని చాలా ప్రత్యేకంగా డిజైన్ చేశా. కళాకారులు తమ కళను పెయింటింగ్, డ్రాయింగ్‌తో పాటు వివిధ ఆకృతులు, వస్తువులు, స్వతహాగా మలిచిన బొమ్మలు, కాగితాలు, వివిధ రకాల లోహాలు, అచ్చులు.. ఇలా వేటితోనైనా ప్రదర్శించే స్వేచ్ఛనిస్తా. కొన్నిసార్లు థీమ్‌లతో నిర్వహిస్తాం. ఈ మధ్య చదువుకు ముడిపెట్టి జామెట్రీ, హిస్టరీ లాంటివీ చేశాం. గ్యాలరీల బయటా వందల ప్రదర్శనలు ఏర్పాటుచేశాం. లండన్, ప్యారిస్, న్యూయార్క్.. నగరాల్లో నేను ఏర్పాటుచేసిన ప్రదర్శనల్లో భారతీయ కళాకారుల సృజనలకు అద్భుత ఆదరణ దక్కింది. మా గ్యాలరీల ద్వారా వందలమంది కళాకారుల ప్రతిభ జనాలకు చేరువైంది. వారిలో తెలుగు వాళ్లూ ఉన్నారు. అమెరికాలో స్థిరపడిన సంగీతారెడ్డి, వైజాగ్‌కు చెందిన దివ్యా చిన్ని, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి.. ఇలా ఎంతోమంది మాతో కలసి పనిచేస్తున్నారు. కళాకారిణిగా ఉన్నా కళకు ఇంత ఖ్యాతి తెచ్చేదాన్ని కాదేమో. ప్రదర్శనలతోపాటు అమ్మకాలూ చేపడతాం. అమ్మగా వచ్చిన మొత్తంలో కొంత మాకు అందుతుంది. బొమ్మలతో ఏం వ్యాపారం ఉంటుంది. అనుకుంటున్నారా.. ఏటా అమ్మకాలు రూ.కోట్లలోనే జరుగుతున్నాయి. కళలకు ప్రాచుర్యం పెంచడానికి కళాకారులతో పరిచయ కార్యక్రమాలూ నిర్వహిస్తాం. యువతకు చేరువకావడానికి ఇప్పుడు ఆన్‌లైన్లో, ప్రత్యేకించి సామాజిక మాధ్యమాల్లో కళాకారుల కళాఖండాల్ని ప్రదర్శిస్తున్నాం. ఈ రంగంలోకి మహిళల రాక బాగా పెరిగింది. వారెంతో సాహసోపేత కళల్ని ప్రదర్శిస్తున్నారు. వారిలో ధైర్యం, లక్ష్యంపై కసి కనిపిస్తోంది. ఇదే ఎన్నో వినూత్న కళాఖండాల్ని ప్రజలముందుకు తెప్పిస్తోంది. మహిళగా నాకిది సంతృప్తినిచ్చిన అంశం. ❑

# పిల్లలు మనకు జీవిత పాఠమే!



పిల్లలే మనకు మార్గదర్శకాలు పిల్లలు తల్లిదండ్రులను చూసే అన్ని విషయాలు నేర్చుకుంటారు. కానీ మనం కూడా వాళ్ల నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలానే ఉన్నాయి.

వారిలో ఉండే అమాయకత్వం, కల్మషం లేని నవ్వు ప్రతిదీ మనకు నిత్య జీవిత పాఠమే! పరిచయం లేని వ్యక్తులను చూసిన సరే కల్మషం లేకుండా నవ్వేస్తారు. అలాంటి స్పందనే ఎదుటి వాళ్ల నుంచి వస్తుంది. అంతేగానీ, నవ్వే ముందు ఎందుకు నవ్వాలి అనే ప్రశ్న వాళ్లకుండదు. ఇది మనకు వర్తిస్తుంది. మన ఇంటిపక్కో, బస్సులో పక్కసీటు లోనో, ఉద్యోగంలోనో, కొత్త వాళ్లతోనో మాట్లాడాలా వద్దా మాట్లాడితే ఏమనుకుంటారో, ఎలా పకరరించాలి. ఇలా సవాలక్ష ప్రశ్నలు వేసుకోకుండా ఒకసారి నవ్వేస్తే చాలు. స్నేహం మొదలవుతుంది. పిల్లలకు ఒక వస్తువునో, జంతువునో చూస్తే భయపడాలన్న విషయం మనం చెప్పేదాకా తెలీదు. మనమే అది బూచి అంటూ చెప్పి భయపెడతాం. మనం ఇలా పూర్తిగా దేనికీ భయపడకుండా ఉండాలని కాదు కానీ అన్నింటినీ విపరీతంగా ఆలోచించడం మానుకోవాలి. వయసు పెరిగే కొద్ది తిరస్కరణాల భయం, ఓటమి లాంటి ఆలోచనలు మెదడులో నాటుకుపో తాయి. వీటిని అదుపులో పెట్టుకోవటానికి ప్రయత్నించాలి. నవ్వడం, ఆడుకోవడం, పాడటం, చిన్నప్పుడు అందరం చేసేవే. కానీ పెద్దయ్యాక మెచ్యూరిటీ పేరుతో అవన్నీ మరిచిపోతాం. అయితే సమయానికి, సందర్భానికి అనుగుణంగా అలా ఉండటం తప్పుకాదు. కానీ పూర్తిగా మన జీవితం నుంచి వేరు చేయకుండా ప్రతిక్షణం ఆనందంగా గడిపేలా చూసుకోవాలి. ఒక వయసు రాగానే మనం ప్రశ్నించే తత్వం మరిచిపోతాం. కానీ పిల్లల్లా మన సందేహాలను ఎప్పటి కప్పుడు నివృత్తి చేసుకోవాలి. ●

# దీపాలకు.. రంగోలి జత







దీపావళికి రంగులు, పూలతో ముగ్గులు వేసి, వాటి మధ్య దీపాలనుంచి మురిసిపోతాం. కాస్త శ్రమతో కూడుకున్నదే కదూ! ఆ పనీ ఇప్పుడు తేలికైపోయింది. వస్త్రాలు, చెక్క, వివిధ లోహాలతో చేసిన ఇన్‌స్టంట్ ముగ్గులు దీపాలు పెట్టుకునేలా దొరుకుతున్నాయి. గదిమూలలు, టీపాయ్, ముంగిలి. ఏ చోటికైనా సరిపోయేలా తయారు చేస్తున్నారు. ఓ సారి చూసేయండి. బాగున్నాయి కదా. ఏది మీకు సరైనదో ఎంచుకోవడమే తరువాయి.














## చెలి చిట్కా



ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో గుండె జబ్బులు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ప్రపంచ వ్యాప్తంగా 48.9 మిలియన్ల పిల్లలు గుండె జబ్బులతో బాధపడుతున్నారని అంచనా అంటే వీరి జనాభా1% వుందన్నమాట. ప్రతి వెయ్యి మందిలో ఒకరు గుండె జబ్బులతో పుడుతున్నారు. ఇండియాలో 2 లక్షల మంది అంటే వందకు ఒకరు గుండె జబ్బులతో బాధపడుతున్నారు. 1875లో రోకిటాన్సీ అనే వైద్యుడు పిల్లల్లో గుండెజబ్బుల్ని గురించి వివరించడమైనది.

**కారణాలు : జన్యులోపాలు :** డీన్ సింద్రోమ్, టర్నర్ సింద్రోమ్, మర్ఫాన్ సింద్రోమ్ వంటి అనేక జన్యులోపాలున్న వారిలో ఈ పరిస్థితి ఎదురవుతుంది. 10–15% మందిలో వీరికా చరిత్ర ఉంటుంది. ముఖ్యంగా రెండవ సంతానానికి రిస్క్ ఎక్కువ. 30 రకాల జన్యులోపాల్లో ఈ సమస్య ఉంటుంది.

**పర్యావరణ లోపాలు:** ఎరువులు, స్మోకింగ్, డ్రగ్స్ వాడకం, ఆల్కహాల్ త్రాగడం, కాలుష్యం, హానికారక, రసాయనికాలికల గురికావడం, బి.పి. షుగర్, కొలెస్ట్రాల్, మందులవాడకం మొదలైనవి.

**తల్లిలో లోపాలు:** స్థూలకాయం, భౌతిక శ్రమ లేకపోవడం, గర్భనిరోధక మాత్రలు, దీర్ఘ కాలిక వ్యాధులకి మందులు స్టిరాయిడ్స్ వాడడం, హార్మోన్ల మాత్రలు, అంటువ్యాధులు, మేనరికాలు, విటమిన్ల లోపా లు ముఖ్యమైనది. దాదాపు 50 రకాల గుండె జబ్బులు ప్రస్ఫుటంటా పిల్లల్లోకన్పిస్తాయి.




**రకాలు: 1.** సెప్టల్ డిఫెక్ట్స్: గుండె కుడి ఎడమ గదుల్ని వేరుచేసే కండరం తాలుకూ గోడను సెప్టమ్ అంటారు. రంధ్రంతో ఉంటే గుండె ఎడమ వెనుక భాగం నుండి రక్తం కుడి భాగంలోకి వస్తుంది (4.5%)

**ఇవి మళ్లి రెండు రకాలు.**

**ఎ. ఎఎస్‌డిఒ:** గుండెలో రెండుకర్ణకల మధ్యగల గోడలో లోపం, కుడి, ఎడమ కర్ణికకు మధ్యగల రంధ్రం వల్ల ఒత్తిడి గుండెకు ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది. 40% మందిలో ఈ రంధ్రం రెండు సంవత్సరాలకి మూసుకొనిపోతుంది. దీని వల్ల ఊపిరి తిత్తులకు సరఫరా అయ్యే రక్త ప్రసరణపై ఒత్తిడి పెరుగుతుంది. ఎదుకంటే ఈ రంధ్రం ద్వారా ఎడమ నుండి కుడికి రక్తం ప్రవహిస్తుంది.

**బి. విఎస్‌డి:** వెంట్రిక్యులార్ సెప్టల్ డిఫెక్ట్ గుండె క్రింది గదుల్ని వేరు చేస్తుంది. దీనివల్ల కుడి ఎడమ జఠరికల పై ఒత్తిడి పెరిగి గుండె పరిమాణం పెరుగుతుంది. చిన్న రధ్రం వల్ల దుష్ప్రభావం ఉండదు. పెద్దగా వుంటే శస్త్ర చికిత్స అవసరమవుతుంది. ఇది 4 సంవత్సరాల లోపు మూసుకొని పోతుంది. సమయానోసిస్ రకాన్ని బట్టి వ్యాధుల్ని సయానోటిక్ గుండె జబ్బులు (శరీరం నీలి రంగుగా మారడం) నాన్ సయానోటిక్ గుండె జబ్బులు అని అంటారు.

# అవతార మూర్తిత్వం



నదీనదాలు, పర్వతాలు ఉన్నంత కాలంల రామాయణ గాథ సమస్త లోకాలలోను నిలిచి ఉంటుంది. కీర్తింప బడుతూ ఉంటుంది. రామాయణం అందించిన మహోత్కృష్ట సందేశం మానవాళికి అనుక్షణం అవిచ్ఛిన్నంగా అందుతూనే ఉంటుంది. మాటలలో, చేతలలో, నడకలలో, నడతలో, చర్యలో, ప్రతి చర్యలో, ప్రతీ చర్యలో అణువణువునా, అడుగడుగునా తన జీవితంలో మహోన్నతమైన మానవ ధర్మాలను ఆచరించి చూపిన అవతార మూర్తి శ్రీరామచంద్రుడు. రామనామం ఎంతో విశిష్టమైనది. ఉత్కృష్ఠమైనది అని చెబుతారు. నామనామం విశిష్టతీ గూర్చి చెబుతూ 'శబరి ఎంగిలి గంగ తానమాడిన పేరు. హనుమ ఎదలో భక్తి ఇనుమడించిన పేరు.' అని కవితాత్మకంగా చెబుతారు వేటూరి సుందర రామమూర్తి. 'రామో విగ్రహాన్ ధర్మ.' ధర్మం అనేది విగ్రహ ఆకారం పొందితే, ఆ ఆకారం పేరు శ్రీ రాముడు. అయితే 'ధర్మం అంటే ఏమిటి? ఏది ధర్మం?' అనే ప్రశ్నలు మనక కలుగుతాయి. ఇతరులు ఏది చెసినట్లయితే నీకు కష్టం అవుతుందో, అపకారం అవుతుందో, అది నువ్వు యితరులకు చేయక పోవడమే ధర్మం.ఇతరులు నీకేది చేస్తే సంతోషం అవుతుందో, ఉపకారం అవుతుందో, నువ్వు యితరుకలు అదే చేయటం ధర్మం. అందుకే 'శ్రీరాముడు చేసిందంతా ధర్మం. శ్రీరాముడు చేయనిది అధర్మం.' అనంటారో మహనీయుడు. ఓ గురువు వద్దకు ఓ శిష్యుడు వచ్చేడు. 'నాకు మంచివాడుగా, ధర్మ పరునిగా మారిపోవాలని ఉంది. ఉపాయం చెప్పండి.' అని అడిగేడు. 'అదేమంత కష్టమైన పనేమీ కాదు. సులభమైనదే. దానికోసం నువ్వో పనిచేయాలి. ఈ క్షణం నుంచి నువ్వు. శ్రీరామచంద్రుడివి అయిపో' అని సలహా ఇచ్చేరు గురువుగారు. చాలా సులభమైనదిగా కనిపించినా, అనిపించినా, శ్రీరామునిలా మారి పోవటం ఆచరణలో ఎంతకష్టమైనదో, మాటలలో మనం చెప్పలేం. శ్రీరాముని కర్తవ్యదీక్ష. ఓ కొడుకుగా, ఓ భర్తగా, ఓ అన్నగా, ఓ చక్రవర్తిగా.. యిలా తాను ఏ పాత్రలో ఉంటే, ఆ కర్తవ్యాన్ని ఆదర్శప్రాయంగా నిర్వర్తించిన అద్వితీయ అనంత గుణ సంపన్నుడు శ్రీరాముడు. తన కర్తవ్యాన్ని మనిషి నిండు హృదయంతో, స్వచ్ఛంగా నిర్మలంలా నిబద్ధతతో నిర్వర్తించాలి అనే పాఠాన్ని తన జీవనం ద్వారా లోకానికి చాటిచెప్పిన అవతారమూర్తిత్వం శ్రీరామునిది. రామావతార 'అవతార మూర్తిత్వం' మన జీవితాలకు స్ఫూర్తివంతంకావాలి. దీప్తివంతం అవ్వాలి.

- రమాప్రసాద్ ఆదిభట్ల

ఆధ్యాత్మికం

# ఆనందాల వేళ.. ఆరోగ్యం జాగ్రత్త



పండగ నాడు తెల్లవారు జామునే మనకు పని మొదలు. పూజ, పిండి వంటలు అయ్యే సరికి ఆలస్యమవుతుంది. అందుకే వేడుక ఆనందం కంటే మన ముఖాల్లో అలసటే ఎక్కువగా కనిపిస్తుంది.

**అలా కాకూడదంటే..**

▸ మరుసటి రోజుకి అన్నీ సద్ధం చేసుకోవాలని ఆలస్యంగా పడుకుంటాం. ఉదయాన్నే త్వరగా లేస్తాం. నిద్రెక్కడ సరిపోతుంది? నిద్రలేమీ నీరసాన్ని తెస్తుంది. కాబట్టి, పనులన్నీ ముగించుకొని త్వరగా పడుకునేలా ప్లాన్ చేసుకోండి. గోరువెచ్చని నీటిలో ఎప్సమ్ సాల్ట్, నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ వేసుకొని పాదాలను ఉంచితే.. మనసు తేలికపడి త్వరగా నిద్రపడుతుంది.

▸. పూజ అయ్యే వరకూ మంచి నీళ్లనీ ముట్టుకోని వారెందరో! అది మంచి పద్ధతికాదు. ఉదయాన్నే కోరువెచ్చని నీటిలోనిమ్మరసం, కాస్త తేనె కలుపుకొని తాగితే శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ వంటివి తీసుకుంటే త్వరగా ఆకలనిపించదు. సత్తువా ఉంటుంది.

▸. ఆకలనిపిస్తే నోరు కట్టేసుకోద్దు. నీరసం ఆవరిస్తుంది. పనీ వేగంగా చేయలేం. గంటలపాటు ఖాళీ కడుపుతో ఉండి, ఒకేసారి సుష్టుగా భోజనం చేసినా అది నీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చాలాసార్లు గ్యాస్ పట్టేడం, అజీర్తి వంటివీ వస్తాయి. తిన్నదీ సరిగా అరగదు. పండ్లు, పండ్ల రసాలు. పాలు, నట్స్ వంటివి తీసుకుంటే గ్లూకోజ్ స్థాయులు పడిపోకుండా ఉంటాయి. శరీరానికి అవసరమైన మినరల్స్ కూడా అందుతాయి. ❑

# షీర్ కుర్మా

షీర్ కుర్మా లో.. క్యాలరీలు – 208, ప్రోటీన్–4.2 గ్రామ, ఫ్యాట్–5.85 గ్రా, కార్బోహైడ్రేట్లు – 36.65 గ్రా

**కావలసినవి :** షీర్ సేమ్యా – పావుకేజీ, నెయ్యి – 50 ఎం.ఎల్, పాలు– ఒక లీటరు, జీడిపప్పు–50గ్రా, యాలకులు–రెండు, పంచదార–150 గ్రా, ఖర్జురం–100గ్రా, ఎండుద్రాక్ష–50 గ్రా, పిస్తా– 50 గ్రా, కోవా–20గ్రా, సారపప్పు–50 గ్రా.

**తయారీ విధానం :** ముందుగా సేమ్యాను వేగించి పక్కన పెట్టుకోవాలి. డ్రై ఫ్రూట్స్‌ను ముక్కలుగా కట్ చేసుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా నెయ్యి వేయాలి. నూనెవేడి అయ్యాక డ్రై ఫ్రూట్స్ వేసి వేగించాలి. తరువాత పాలు, పంచదార వేసి కలపాలి. ఇప్పుడు కోవా వేసి మరగనవ్వాలి. చివరగా సేమ్యా వేసి మరో రెండు నిమిషాలపాటు ఉడికించి దింపాలి. బౌల్‌లోకి తీసుకుని డ్రై ఫ్రూట్స్‌తో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి. ❑



# సూపర్12 మ్యాచ్‌లకు వరుణుడి ఆటంకం!



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా చరిత్రలో తొలిసారి టి20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఐసిసి టి20 ప్రపంచకప్ 2022 ఈనెల 16న ప్రారంభించారు. ప్రస్తుతం గ్రూప్‌మ్యాచ్‌లు జరుగుతుంటే శనివారంనుంచి సూపర్12 మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. ప్రారంభ మ్యాచ్ ఆతిథ్యజట్టు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల మధ్య జరుగుతుంది. 22న ఈ మ్యాచ్ జరుగుతుంటే 23న భారత్‌పాక్‌మధ్య మ్యాచ్ జరుగుతుంది.

ఇక మెల్‌బోర్న్‌పరంగా ఆదివారంమ్యాచ్‌కు 90శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. 10 నుంచి 25 మిల్లీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని బ్యూరో ఆఫ్‌మ ఎటీరియాలజీ వెల్లడించింది సెప్టెంబరులో ఈ ఏడాది లానియా ఈవెంట్ వేసవి అంతా ఉండకపోవచ్చని చెపుతోంది. దీనితో సూపర్ 12 మ్యాచ్‌లకు వర్షం ఆటంకాలు తప్ప వన్న భావన వ్యక్తం అవుతోంది. మెల్‌బోర్న్‌లోని క్రికెట్‌గ్రౌండ్‌లో ఆదివారం భారత్ తన ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతోంది. సిడ్నీలో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, 90శాతం జల్లులుపడతాయని, ఉరుములతోకూడిన వర్షం కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణశాఖ వెల్లడించింది. ఇదిలా ఉంటే శనివారం సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో న్యూజిలాండ్‌తో ఆస్ట్రేలియా తలపడుతోంది. గత ఏడాది ఐసిసి టి20 వరల్డ్‌కప్ 2021ఫైనల్‌లో ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌ను ఓడించి పొట్టిఫార్మాట్‌లో మొదటిప్రపంచకప్ ఎగరేసుకుపోయింది. ఈపుడు ఈమ్యాచ్‌లో గెలిచి వరల్డ్‌కప్ బోణీకొట్టాలనిచూస్తోంది. అయితే సిడ్నీలో 1నుంచి మూడు మిల్లీమీటర్ల వర్షంకురుస్తుందని, 80శాతం భారీ వర్షాలే ఛాన్స్ అనివాతావరణశాఖ ప్రకటించింది.

ఇక ఇండియా కివీస్‌జట్టుకు వార్మప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ వార్మప్‌మ్యాచ్‌కూడా వర్షంతో మధ్యలోనే నిలిచిపోయింది. తర్వాతజరిగే ఆస్ట్రేలియా న్యూజిలాండ్, భారత్ పాక్ మ్యాచ్‌లకు సైతం వరుణుడి గండం తప్పదన్న హెచ్చరికలు అందుతున్నాయి. దీనితో ప్రత్యేకించి భారత్; పాక్, ఆసీస్ అభిమానులకు తీవ్ర నిరాశకలుగుతోంది.





# సూపర్12లోకి జింబాబ్వే ఎంట్రీ

## ఐదు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌టోర్నీలో పాల్గొన్న జింబాబ్వేజట్టు సూపర్12లోప్రవేశించింది. గ్రూప్బిలో భాగంగా స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 133 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 18.3 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టంతో టార్గెట్‌ను ఛేదించింది. క్రెయింగ్ ఇర్విన్(58') పరుగులు చేసాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడితే సికిందర్‌రజా 23 బంతుల్లో 40 పరుగులు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివరిలో జింబాబ్వే వరుసగా వికెట్లు కోల్పోయినప్పటికీ మిల్టన్ షుంబా 11, రియాన్‌బర్ల్ తొమ్మిది పరుగులుచేసి జట్టును గెలిపించారు. స్కాట్లాండ్ బౌలర్లలో జోష్ డేవీ రెండు బ్రాడ్‌వీల్, మార్క్‌వాట్, మైకెల్ లీస్క్‌లు తలా ఒక వికెట్‌తీసారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 132 పరుగులుచేసింది. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో ఒక్కసిక్సర్‌కూడా లేకపోవడం విచిత్రం. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో మున్సీ 54 పరుగులతో టాప్‌స్కోరర్‌కాగా మెక్ లియోడ్ 25 పరుగులుచేసాడు. జింబాబ్వే బౌలర్లలో చతరా, నగర్వాలు తలా రెండు వికెట్లు తీయగా ముజరబాని, సికిందర్‌రజాలు చెరొక వికెట్‌తీసారు. జింబాబ్వే జట్టు గ్రూప్‌బి టాపర్‌గా సూపర్12లో ఇండియా ఆకిస్థాన్‌లు ఉన్న గ్రూప్2లోకి రాగా వెస్టిండీస్‌పై విజయం సాధించిన ఐర్లాండ్ బి2గా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలున్న గ్రూప్వన్‌లోకి అడుగుపెట్టింది. ఇక సూపర్12లో గ్రూప్‌వన్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్‌లు ఉండగా గ్రూప్2లో ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, జింబాబ్వేలున్నాయి.

# విండీస్‌కు ఐర్లాండ్ షాక్

## తొమ్మిది వికెట్ల తేడాతో విండీస్ ఓటమి

## ఇంటిముఖం పట్టిన వెస్టిండీస్ టీమ్



**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో ఐర్లాండ్‌జట్టు అద్భుతాలుచేసింది. టాప్‌జట్టు వెస్టిండీస్‌కు షాక్ ఇచ్చి టి20 ప్రపంచకప్ సూపపర్12లోకి దూసుకువచ్చింది. గ్రూప్‌బినుంచి అర్హత సాధించిన జట్టుగా నిలిచింది. అయితే జింబాబ్వే స్కాట్లాండ్ జట్లలో విజేతను బట్టి స్థానం మారుతుంది. టి20 ప్రపంచకప్‌లో రెండుసార్లు టైటిల్‌ను కొట్టిన వెస్టిండీస్ ఈసారి మాత్రం క్వాలిఫయర్‌రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. నికోలస్ పూరన్ నాయకత్వంలోని విండీస్ కీలకమైన పోరులో ఐర్లాండ్ చేతిలోఘోర పరాభవం ఎదుర్కొంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనచేసిన ఐర్లాండ్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 146 పరుగులుచేసింది. బ్రాండన్‌కింగ్ 62 పరుగులుచేసి అర్థశతకం సాధించగా ఛార్లెస్ 24, ఓడియన్‌స్మిత్ 19 పర్వాలేదనిపించారు. అయితే ఐర్లాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులను సంధించడంతో భారీ స్కోరును సాధించలేకపోయారు. ఐర్లాండ్ బౌలర్లలో డెలాని మూడు, బారీ సిమిసింగ్‌చెరోవికెట్‌తీసారు. అల్జారీ జోసెఫ్, జేసన్ హోల్డర్, మెక్కాయ్ వంటిపేసర్లు ఉన్న వెస్టిండీస్‌ను ఎదుర్కొనడం ఐర్లాండ్‌కు కష్టమనే భావనను పటాపంచలుచేస్తూ ఓపెనర్లు అదరగొట్టారు. తొలి వికెట్‌కు పాల్ స్టిర్లింగ్ 66, ఆండ్రూ బాల్బిర్నీ 37, కేవలం 7.3 ఓవర్లలోనే 73 పరుగులజోడించి బోణీచేసారు. బాల్బిర్నీ ఔట్ అయినా ఐర్లాండ్ ఇన్నింగ్స్ స్పీడ్ ఏమాత్రం ఆగలేదు. లొర్కాన్ టక్కర్ 45తో కలిసి స్టిర్లింగ్ విజయతీరాలకు చేర్చారు. ఈ క్రమంలో అర్థ సెంచరీకూడా పూర్తిచేసాడు. కేవలం ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయిన ఐర్లాండ్ 17.3 ఓవర్లలో 150 పరుగులుచేసి విజయం సాధించింది. విండీస్ బలర్ అకీల్ హోసేన్ వికెట్‌తీసాడు.



# వరల్డ్ షూటింగ్‌లో భారత్‌కు రజతం

**కైరో:** ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మరో రజతపతకం గెలిచింది. 25 మీటర్ల ర్యాపిడ్‌ఫైర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత ద్వయం రెండోస్థానంలో నిలిచింది. ఫైనల్‌లో అనీశ్, సిమ్రన్‌ప్రీత్‌కౌర్ ద్వయం 14:16 స్కోరుతో ఉక్రెయిన్‌కు చెందిన యులియా కొరస్టైలోపోవా మాక్సిమ్ హోరడైనెట్స్ చేతిలో ఓటమి పాలయ్యారు.

తాజా వెండిపతకంతో ప్రపంచ ఛాంపియన్షిప్‌లో భారత్ మొత్తం పతకాలు 26కి చేరాయి. జట్టు రెండోస్థానంలో కొనసాగుతోంది. ఈ పతకాల్లో పది స్వర్ణాలు, ఆరు రజతాలు, పది కాంస్యపతకాలు ఉన్నాయి. జూనియర్ మహిళల ఎయిర్‌పిస్టల్‌లో వర్ష సింగ్ 0.2 పాయింట్లతో కాంస్య పతకం కోల్పోయింది.

వీటిలోమూడు పతకాలను చైనాయే గెలిచింది. క్వాలిఫికేషన్ అగ్రస్థానం సాధించిన ఇషాసింగ్ ఐదోస్థానానికే పరిమితం అయింది.

# ఎంసిఎ అధ్యక్షుడిగా అమోల్ కాలే

## భారత్‌మాజీ క్రికెటర్ సందీప్‌పాటిల్ ఓటమి



**ముంబయి:** ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) ఎన్నికల్లో భారత మాజీ బ్యాటర్‌కోచ్ సందీప్‌పాటిల్ ఓటమి చెందారు. మహారాష్ట్ర అధికారపార్టీ బలపరిచిన అభ్యర్థి అమోల్ కాలే విజయం సాధించారు. గతంలో కాలే ఎంసిఎ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. బిసిసిఐ కోశాధికారిగా కొత్తగా ఎన్నికైన ముంబయికి చెందిన బిజెపి ఎమ్మెల్యే ఆశిష్ షెలార్‌కాలేకు మద్దతిచ్చారు. పాటిల్‌పై కాలే 25 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 370 ఓట్లున్న ఎలక్టోరల్ కళాశాలలో కాలేకు 183 ఓట్లురాగా పాటిల్ 158 ఓట్లుసాధించారు. క్రికెట్‌కు సందీప్ చేసిన సేవలు గౌరవిస్తానని అమోల్‌కాలే అన్నారు. ఆయన అనుభవం ఉపయోగించుకుంటామన్నారు. ఎన్నికల్లోప్రత్యర్థులమే కానీ మంచి మిత్రులమని, సందీప్‌పై తనకున్న గౌరవం చెక్కుచెదరదని కాలే అన్నారు. భారత్‌కు సందీప్ ఒక గొప్ప క్రికెటర్ అని ఆయన నైపుణ్యం, అనుభవం ఎప్పటికీ వినియోగించుకుంటామని కొత్త అధ్యక్షుడు అమోల్‌కాలే అన్నారు. మా బృందం ఓటమిని అంగీకరించామని, ఎన్నికైన ప్యానెల్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని పాటిల్ అన్నారు.

Azadi Ka Amrit Mahotsav

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)

### కార్డ్ హోల్డర్లు తమ కార్డులను టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తుంది

కార్డ్ హోల్డర్ల ప్రయోజనాలను కాపాడేందుకు, అక్టోబరు 1, 2022 నుండి అమలులోకి వచ్చేలా, కార్డ్ నెట్‌వర్క్‌లు మరియు కార్డ్ జారీచేసేవారు కాకుండా ఇతర సంస్థలు కార్డ్ నంబర్, గడువు తేదీ మొదలైన కార్డ్ డేటాను నిల్వ చేయరాదని RBI ఆదేశించింది (కార్డ్-ఆన్-ఫైల్ CoF). అదే సమయంలో, కార్డ్ హోల్డర్లకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు, RBI CoF Tokenisationని ప్రవేశపెట్టింది. టోకెనైజేషన్ చేయబడింది, తద్వారా కార్డ్ హోల్డర్ ప్రతి లావాదేవీకి కార్డ్ వివరాలను నమోదు చేయకుండా ఈ సౌలభ్యాన్ని ఆస్వాదిస్తూనే ఉంటారు; అదే సమయంలో వ్యాపారి కార్డ్ వివరాలను నిల్వ చేయడు లేదా ఉపయోగించడు, ఇది కార్డ్ వివరాలను కోల్పోకుండా మరియు సంబంధిత దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది. టోకెన్ల ఉపయోగం కార్డ్ లావాదేవీల భద్రత మరియు సౌలభ్యాన్ని పెంపొందిస్తుంది మరియు కార్డ్ హోల్డర్ల ఆసక్తిని కలిగి ఉంటుంది.

### టోకనైజేషన్ లేదా కార్డ్-ఆన్-ఫైల్ (CoF) టోకనైజేషన్ అంటే ఏమిటి?

1. టోకనైజేషన్ (లేదా CoF Tokenisation) మీకు సౌలభ్యం ఉన్న ఏ సమయంలోనైనా చేయవచ్చు.
2. టోకనైజేషన్ అనేది డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ వివరాలను టోకెన్ అని పిలిచే ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ కోడ్‌తో భర్తీ చేసే ప్రక్రియ.
3. టోకనైజేషన్ అనేది ఆన్‌లైన్/ఇ-కామర్స్ లావాదేవీలకు మాత్రమే సూచించబడుతుంది మరియు ముఖాముఖి లేదా పాయింట్ ఆఫ్ సేల్ (PoS) లావాదేవీలకు కాదు.
4. ప్రతి కార్డుకు మరియు ప్రతి ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారి వద్ద టోకనైజేషన్ ఒక్కసారి మాత్రమే చేయాలి. ప్రతి టోకెన్ ప్రత్యేక కార్డ్ మరియు ప్రత్యేక ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారికి ప్రత్యేకంగా ఉంటుంది. కార్డ్ హోల్డర్ ఎన్ని ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారుల వద్ద అయినా కార్డ్‌ను టోకనైజ్ చేయవచ్చు.
5. టోకెన్ సృష్టించబడిన వ్యాపారికి కాకుండా మరే ఇతర వ్యాపారికి చెల్లింపు కోసం ఉపయోగించబడదు.
6. ఒకసారి టోకెన్ సృష్టించబడిన తర్వాత, భవిష్యత్తులో లావాదేవీలు చేపట్టడానికి కార్డ్ హోల్డర్ టోకెన్ వివరాలను నమోదు చేయనవసరం లేదా గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు. టోకనైజ్ చేయబడిన కార్డ్‌ని గుర్తించడం కోసం, చెక్‌అవుట్ ప్రాసెస్ సమయంలో కార్డ్‌ని చివరి నాలుగు అంకెలు ప్రదర్శించబడతాయి.
7. కార్డ్ హోల్డర్లు వారి స్వంత ఎంపిక ప్రకారం వారి టోకెన్‌లను డి-రిజిస్టర్ చేసుకోవడానికి కూడా ఒక ఎంపికను కలిగి ఉంటారు.

### కార్డును టోకనైజ్ చేయడం ఎలా?

1. టోకనైజేషన్ని ఎంచుకోవడానికి, కార్డ్ హోల్డర్ వ్యాపారి వెబ్‌సైట్/అప్లికేషన్‌లో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోవాలి.
2. నమోదు చేసుకోవడానికి, కార్డ్ హోల్డర్ కార్డు వివరాలను నమోదు చేసి సమ్మతిని అందించాలి. కార్డ్ జారీచేసేవారు OTP వంటి అదనపు ప్రమాణీకరణ కారకం ద్వారా సమ్మతిని ధృవీకరిస్తారు.

**కార్డ్ హోల్డర్లు తమ కార్డ్‌ను సురక్షితమైన, అతుకులు లేని మరియు అనుకూలమైన అనుభవాన్ని పొందేందుకు టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తారు.**

*ఈ సలహా సమాచారం మరియు సాధారణ మార్గదర్శక ప్రయోజనం కోసం మాత్రమే RBI ద్వారా జారీ చేయబడింది. స్పష్టీకరణ లేదా వివరణ కోసం, ఏదైనా ఉంటే, RBI జారీ చేసిన సంబంధిత సర్క్యులర్‌లు మరియు నోటిఫికేషన్‌ల ద్వారా ఒకరు మార్గనిర్దేశం చేయబడవచ్చు.*




BUY YOUR FAVOURITE NEXA CAR THIS FESTIVE SEASON AND AVAIL EXCITING BENEFITS.

Contact us at 1800-200-[6392] 1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

HYDERABAD: NEXA BANJARA HILLS (VARUN MOTORS PH: 04067263433), NEXA JUBLIEE (RKS MOTORS PH: 04066588489), NEXA LB NAGAR (KALYANI MOTORS PH: 04071326633), NEXA MUSHEERABAD (THE MITHRA AGENCIES PH: 04067263455), NEXA RAIDURGAM (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), NEXA LUMBINI PARK (RKS MOTORS PH: 04067263307), NEXA MALAKPET (GEM MOTORS INDIA PVT LTD PH: 04067337058), NEXA KUKATPALLY (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), NEXA GACHIBOWLI (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), NEXA QCITY ROAD (SAI SERVICE PVT LTD PH: 04066588133), SECUNDERABAD: NEXA BOWENPALLY (AUTOFIN LIMITED PH: 04071326637), NEXA SAINIKPURI (VARUN MOTORS PH: 04071326630), WARANGAL: NEXA WARANGAL EAST (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), KARIMNAGAR: NEXA RAMPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), NIZAMABAD: NEXA NIZAMABAD EAST (VARUN MOTORS PH: 04071326631), NALGONDA: NEXA NALGONDA NORTH (PAVAN MOTORS PVT LTD PH: 9100051403), KHAMMAM: NEXA WYRA ROAD (PARAMSHIVA MOTORS (MITHRA AUTO AGENCIES) PH: 04071326638), MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320).

*T&C apply. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to the lighting effect. Images are for illustration purposes only. All offers are brought to you by NEXA dealers only. Offers may vary subject to the model and variant purchased. Offers shown above include consumer offer and exchange bonus. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st Oct'2022 or till stocks last. Maruti Suzuki Smart Finance is now available pan-India. Maruti Suzuki Subscribe is available only in selected cities.

NEXA Safety Shield
- DUAL FRONT AIRBAGS
- ABS WITH EBD
- PEDESTRIAN PROTECTION COMPLIANCE
- COMPLIANT WITH -
  - FULL FRONTAL IMPACT
  - FRONTAL OFFSET IMPACT
  - SIDE IMPACT

Feature and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.